


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 17-08-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 318 పేజీలు : 8 వెల : 1 రూపాయి



## భారత రత్న, మాజీ ప్రధాని అటల్ జీ

# మహాభినిష్క్రమణ

- ఐదుసార్లు ప్రధాని పదవినలంకరించిన వాజ్‌పేయి
- కార్గిల్ విజయుడు .. భారత రాజకీయ భీష్ముడు
- 2005 డిసెంబరులో క్రియాశీల రాజకీయాలకు స్వస్తి
- రాజకీయాలలో అగ్రగణ్యుడు.. అపర చాణుక్యుడు
- అత్యంత విషమంగా ఆరోగ్య పరిస్థితి
- జూన్ 11న ఎయిమ్స్‌లో చేరిక
- ఆగస్టు 16 సాయంత్రం కన్నుమూత
- ప్రముఖుల సంతాపం
- నేటి సాయంత్రం అంత్యక్రియలు



న్యూఢిల్లీ: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి (93) ఇకలేరు. తొమ్మిది వారాలుగా ఎయిమ్స్‌లో మృత్యువుతో పోరాడుతూ కన్నుమూశారు. మంగళవారం నుంచి ఆయన ఆరోగ్యపరిస్థితి విషమించడంతో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. తొమ్మిదేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాజపేయి.. 9 వారాలుగా ఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో మంచానికే పరిమితమయ్యారు. మూత్రనాళాల ఇన్ఫెక్షన్, శ్వాస తీసుకోవడం కష్టం కావడం వంటి సమస్యలతో బాధపడుతున్న వాజ్‌పేయిని జూన్ 11న ఎయిమ్స్ ఆస్పత్రిలో చేర్చారు. నాటి నుంచి అక్కడే ఆయన చికిత్స పొందారు. మంగళవారం నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి దిగజారడంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్సనందించారు. అయితే ఆయన మూత్రపిండాల్లో ఒకటే పనిచేస్తుండడం, బలహీనమైన ఊపిరితిత్తులు, మధుమేహం కారణంగా ఆయన ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారింది.

వాజ్‌పేయి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా బుధవారం సాయంత్రం ఎయిమ్స్‌కు వెళ్లి ఆయనను చూసొచ్చారు. అంతకుముందు.. ఎయిమ్స్ డైరెక్టర్ రణ్‌దీప్ గులేరియా మోదీని కలుసుకుని వాజపేయి పరిస్థితి గురించి వివరించారు. దీంతో వాజపేయిని తరువాయి 2లో..

## వాజ్‌పేయి లేని లోటు పూడ్చలేనిది



న్యూఢిల్లీ : భారత రత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి మృతి పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మన అత్యంత ప్రియమైన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి దివంగతులుకావడంతో భారతదేశం శోక సముద్రంలో మునిగిపోయిందని ట్వీట్ చేశారు. ఆయన తరువాయి 2లో..

## కృష్ణా దీవుల అభివృద్ధికి బీఎల్‌ఎఫ్‌తో ఒప్పందం

- పర్యావరణ అంశాలను పరిశీలించాల్సి వుంది
- తర్వాతే ప్రాజెక్టుల ప్రారంభం



అమరావతి: కృష్ణా నదిలో ఉన్న దీవుల అభివృద్ధికి ఆసక్తి కనబర్చిన యూఏఈ కి చెందిన బీఎల్‌ఎఫ్ సంస్థ రెండు దీవుల అభివృద్ధికి సీఆర్‌డీఏతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ సంస్థ యూఏఈలో అక్కడి ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద పనిచేస్తున్న బిజినెస్ లీడర్స్ ఫోరమ్ (బీఎల్‌ఎఫ్). కృష్ణానదిలో ఉన్న 14 దీవుల్లో ఏడు దీవులు అభివృద్ధి చేయడానికి అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఈ రెండు ఐలాండ్‌లను బీఎల్‌ఎఫ్ ప్రతినిధులు పరిశీలించారు.

దాదాపు 500 ఎకరాల్లో గోల్ఫ్ కోర్స్, కన్వెన్షన్ సెంటర్, రిక్రియేషన్ విల్లాలు నిర్మించడానికి యూఏఈ సంస్థ ముందుకు వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిగా ప్రారంభించే ముందు పర్యావరణ అంశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత మూడు నెలల్లో ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని అధికారులు సీఎంకు వివరించారు.

## రాజన్న రాజ్యాన్ని స్థాపిస్తా



నాతవరం: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, ప్రతిపక్ష నేత వైయస్.జగన్మోహనరెడ్డి పాదయాత్ర 238వ రోజు గురువారం నాతవరం మండలం ఎర్రవరం నుండి తరువాయి 2లో..

## ప్రత్యేక జోన్ ఇస్తారా? ఇవ్వరా?

వార్త 8వ పేజీలో..

## భారత యువతను అంతరిక్షానికి పంపుతా

ప్రధాని మోడీ కీలక ప్రకటన




న్యూఢిల్లీః 72వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. 2022 నాటికి సొంత రాకెట్, టెక్నాలజీతో భారతీయులను అంతరిక్షంలోకి పంపిస్తామని ప్రకటించారు. ఇందుకోసం ఇస్రో తీవ్రంగా క ృషి చేస్తోందని వెల్లడించారు. 2022 నాటికి దేశం స్వాతంత్ర్యం పొంది 75 ఏళ్లు పూర్తవుతాయనీ, అప్పటికల్లా భారతీయ యువతి లేదా యువకుడిని అంతరిక్షంలోకి పంపుతామని మోడీ స్పష్టం చేశారు.

### ప్రధాని ప్రకటనను స్వాగతించిన ఇస్రో చైర్మన్

కాగా, ప్రధాని ప్రకటనను ఇస్రో చైర్మన్ కె.శివన్ స్వాగతించారు. తమకు చాలా తక్కువ సమయం ఉన్నప్పటికీ, 2022 నాటికి లక్ష్యాన్ని చేరుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ వ్యోమగాములను జీఎస్‌ఎల్వీ మార్క్-3 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి పంపే అవకాశముందని తరువాయి 2లో..

## మాటల్లో.. చేతల్లో మేటి నవభారత నిర్మాత రాజకీయ కురువృద్ధుడు

వార్త 7వ పేజీలో..






# కలెక్టర్‌ను కలిసిన సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్

విజయనగరం: రాష్ట్ర సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ డా.హరిజవహర్‌లాల్‌ను గురువారం తన చాంబర్‌లో కలిశారు. తాను అనేక గ్రామాలు పర్యటించానని అక్కడ సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. జిల్లా కలెక్టర్ ఈ మేరకు సానుకూలంగా స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

## ఘనంగా సుదర్శన దివ్య తిరునక్షత్రోత్సవం



విజయనగరం: స్థానిక సంతపేట శ్రీజగన్నాధస్వామి ఆలయంలో గురువారం సుదర్శన (చక్రత్తాళ్వార్) దివ్య తిరునక్షత్రోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం విశేషాభిషేకం, సుదర్శన శతకం, సుదర్శన అష్టకం మహిళలచే పారాయణాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు అప్పలనరసింహాచార్య, వెంకట రమనాచార్య, తిరుమల తిరుపతి ద్రవిడ వేదపండితులు అనంత జగన్నాధాచార్య స్వామి నిర్వహణలో ఈ కార్యక్రమాలు జరిగాయి.

## సర్వేచేయని భూములపై సత్వర సర్వే

విజయనగరం: జిల్లాలో సాలూరు, పాచిపెంట, మక్కువ మండలాల్లో సర్వేచేయని భూములను త్వరితగతిన సర్వే పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డా.యం.హరిజవహర్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్‌లో అధికారులతో సర్వే చేయని గ్రామలపై సమీక్షించారు. జిల్లాలో మూడు మండలాల్లో 44 గ్రామాలలో కొన్ని భూములను సర్వే చేయలేదని తద్వారా కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ మండలాల్లో భూములు సర్వే చేయడానికి రెవెన్యూ, పోలీసు, సర్వే అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సర్వే చేపట్టాలన్నారు. ఈ బృందాలకు సంబంధించి వాట్సాప్ గ్రూపును తయారుచేసి ప్రతీరోజు సర్వే చేసిన భూముల వివరాలు , సర్వేలో ఇబ్బందులు ఎప్పటికప్పుడు తెలపాలని అన్నారు. తద్వారా వాటిపై చర్యలు తీసుకోవడానికి వీలుకలుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జె.వెంకటరమనారెడ్డి, డి.ఎఫ్.ఓ లక్ష్మణ్, పార్వతీపురం ఆర్.డి.ఓ సుదర్శనదొర, సర్వే అండ్ లాండ్ రికార్డు ఎ.డి. డి.బి.డి.బి.కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు న్యూట్రిన్ గార్డెన్స్‌కు ప్రతిపాదనలు

నర్సీపట్నం : నర్సీపట్నం ఐసిడిఎస్ పరిధిలో 17 న్యూట్రిన్ గార్డెన్స్‌కు ఆన్‌లైన్‌లో ప్రతిపాదనలు చేసినట్టు సిడిపిఒ ఎం.శ్రీకళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గొలుగొండ మండలంలో 13, నర్సీపట్నం మండలంలో 2, రోలుగుంట మండలంలో రెండు ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు. గొలుగొండలో ఐదింటికి అంచనాలు తయారు చేస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో భూమి చదును చేయడంతో పాటు కంచె వేయడం జరుగుతుందన్నారు.

## చురుగ్గా సంపద కేంద్రం నిర్మాణం

గొలుగొండ : కొత్తమల్లంపేట సంపద కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో షెడ్ల నిర్మాణ పనులను చురుగ్గా మొదలెట్టారు. 500 ఇళ్లు, 3వేల జనాభాగా ఉన్న ఇక్కడ వారానికి కనీసం టన్ను చెత్త పోగవుతుంది. దీనిని గ్రామస్థులు ఖాళీ ప్రదేశాల్లో, ప్రధాన రహదారి పక్కన పోస్తున్నారు. వర్షాకాలంలో దోమలు పెరిగి ప్రజలు జ్వరాల పడేందుకు ఈ పరిస్థితులు దారి తీస్తున్నాయి. ఈ నేపథ్యంలో సంపద కేంద్రానికి నిధులు మంజూరు కావడంతో షెడ్లు పనులు పూర్తి అయిన వెంటనే చెత్తను కేంద్రానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# గురజాడ అంటే అంత చులకనా?



విజయనగరం: మహాకవి గురజాడ అప్పారావు పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు అత్యంత చులకన భావంతో ఉన్నారని గురజా ఆలోచనలు గాలికి ఒదిలేస్తున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ తీవ్రంగా మండిపడ్డారు. గత ఏడాది ఆష్టు 6వ తదేఈప మంత్రి గంటా శ్రీనివాసరావు మహాకవి గురుజా అప్పారావు ఇంటిని ఆధునీకరిస్తామని హామీ ఇచ్చారని, ఆనాడు గురజాడ గృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాకవిని మనం గౌరవించుకుందామని ప్రకటించారని గుర్తుచేశారు. అదే సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మీసాల గీత కూడా ఈ విసయంలో చాలా సీరియస్‌గా ఉన్నట్టు చెప్పారని, అయితే గతంలో కాంగ్రెస్ హయంలో చెప్పిన కబుర్లలాగే వీరి మాటలు గాలికి ఒదిలియాలా? అని ప్రశ్నించారు. గురుజాడ వాడిన ఆనాటి వస్తువులు, పుస్తకాలు, శిధిలమైపోతుంటే కనీసమైన శ్రద్ధకూడా పెట్టడం లేదని అన్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే లోక్‌సత్తా పార్టీ ఉఉద్యమం చేపడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా కెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్ళి చర్చించామని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పార్టీ నాయకులు తట్రాజు రాజారావు కూడా ఉన్నారు.

# మినరల్ ఫండ్ ద్వారా అభివృద్ధిపనులు



విజయనగరం: జిల్లాలోని తొమ్మిది శాసన సభా నియోజక వర్గాలలో మినరల్ ఫండ్ ద్వారా పనులు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిం చాలని జిల్లా కలెకక్టర్ హరిజవహర్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో జరిగిన మినరల్ ఫండ్‌పై జరిగిన సమీక్షాసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్న నిధులు, ఎన్ని పనులు చేయడానికి ప్రతిపాదనలు వచ్చాయి? ఎన్ని పనులు మంజూరు చేయడానికి వీలుందో తదితర వివరాలతో ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇప్పటి వరకు మినరల్ ఫండ్ ద్వారా ఏ నియోజక వర్గంలో ఏఏ పనులు చేపట్టారో వివరాలు సమర్పించాలని ఆధికారులను కోరారు.

ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ జె.వెంకటంమణారెడ్డి, డిఆర్‌ఓ వెంకటరావు, గనులు మరియు భూగర్భ శాఖ ఎ.డి. సత్యనారాయణ, డి.పి.ఓ సత్యనారాయణ, డి.ఇ.ఓ నాగమణి, ఇతర అధికారలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ చతురతతో అవినీతి అంతం

విజయనగరం: దేశంకోసం సర్వం త్యాగం చేసిన మహనీయుల జీవితాలను నేటిరాజకీయ వ్యవస్థ అర్థం చేసుకుంటే అవినీతి, అంతమవుతుందని, ఆంధ్రప్రదేశ్ గాంధీస్మారకనిధి జిల్లా అధ్యక్షులు రొంగలి పోతన్న , కన్వీనరు డా॥ డి.పారినాయుడులు అభిప్రాయపడ్డారు. బుధవారం రాత్రి స్థానిక లయన్సు కమ్యూనిటీ హాలులో గాంధీస్మారకనిధి అద్వర్యంలో పట్టణ అద్యక్షులు ధవళ సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఉత్సవ సభలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్ర్య ఉద్యమ సమరంలో విజయనగరానికి అనుబంధం ఉందని మహాత్ముని సందేశాలకు ప్రభావంతమైన ఈ ప్రాంత వాసులు నలబై మందివరకు దేశభక్తులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని పోతన్న పారినాయుడులు గుర్తు చేశారు. నేటి రాజకీయాలలో చట్ట సభల్లో గల సభ్యులు కొందరు అవినీతి, అత్యాచార విమర్శలు ఎదుర్కొవడం విచార కరమన్నారు. విద్యావంతులైన కొందరు ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడడం గాంధీ సిద్ధాంతాలకు తిలోదకాలు ఇవ్వడం బాధాకరమన్నారు . మహాత్ముని సందేశం సత్యం, శాంతి, అహింసలు గూర్చి గాంధీ స్మారకనిధి సభ్యులు ప్రజలలో ప్రచారం చేయాలని వారు కోరారు.దవళ సర్వేశ్వరావు మాట్లాడుతూ గాంధీ సిద్ధాంతాలు భావితరాలకు తెలియజేయుటకు గాంధీ స్మారకనిధి సభ్యులు ప్రతి పాఠశాలకు వెళ్లి సత్యం, శాంతి, అహింసల సారాంశాన్ని బోదిస్తామన్నారు. సమాజ సేవకులు పి.వి.నరశింహరాజు, ఎపిటిఫ్ రాష్ట్ర ఉపాద్యక్షులు సదాశివరావు, గ్రంధాలయ సంఘం అద్యక్షులు నాలుగెస్సులరాజు, పువ్వాడ ట్రస్ట్ అద్యక్షులు జహింద్ సంస్థ ప్రతినిధులు కె.ఆర్.డి.ప్రసాద్, పెద్దింటి అప్పారావు, మహమ్మద్‌గౌష్‌బాషా, త్రినాధ్ ప్రసాద్, సి.హెచ్.చిన్నయ్య, శ్రీమతి సూర్యలక్ష్మి, బసవ మూర్తి, తిరుపతినాయుడు తదితరులు మాట్లాడారు. సభాకార్యక్రమంనకు ముందు దివంగత పార్లమెంటు సభ్యులు స్వాతంత్ర్య సమరయోధులు కె.యస్.తిలక్, లోక్ సభామాజీ స్పీకరు సోమనాధ్‌చటర్జీలకు శ్రద్ధాంజలి ఘటించారు.

అనంతరం ప్రముఖ నాట్యాచారిణి రాధికారాణి శిష్యబృందంతో వందేమాతరం , రఘపతి రాఘవ రాజారామ్ గేయ నృత్యాలు జొన్నవలస ఉన్నతపాఠశాల, గీతాంజలి పబ్లిక్‌స్కూలు విద్యార్ధులతో సరిహద్దు సారధి నిజాయితీల నాటికలు ప్రదర్శించారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

రోలుగుంట : మండలంలోని గిరిజన గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నాయకులు విశాఖలో విద్యుత్‌శాఖ సిఎండి దొరకు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పిత్రిగెడ్డలో నిరంతరం కోతలు ఉంటున్నాయని, అర్ల, లోసింగి, పిత్రిగెడ్డ, కొరుప్రోలు గ్రామాల్లో ట్రాన్స్‌పార్మర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గోవింద రావు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## వాజ్‌పేయి లేని లోటు పూడ్చలేనిది

దివంగతులు కావడంతో ఓ శకం ముగిసిందని పేర్కొన్నారు. ఆయన దశాబ్దాలుగా దేశం కోసం జీవించారని, అత్యంత శ్రద్ధాసక్తులతో దేశానికి సేవ చేశారని పేర్కొన్నారు.

తనకు మాటలు రావడం లేదని, తన మనసంతా భావోద్వేగంతో నిండిపోయిందని పేర్కొన్నారు. మన గౌరవనీయ అటల్ జీ ఇక లేరు. ఆయన తన జీవితంలోని ప్రతి క్షణాన్ని ఈ దేశం కోసం అంకితం చేశారన్నారు.

అత్యంత విషాదకరమైన ఈ సమయంలో వాజ్‌పేయి కుటుంబ సభ్యులకు, బీజేపీ కార్యకర్తలకు, లక్షలాది అభిమానులకు మోదీ సంఘీభావం ప్రకటించారు.

అటల్‌జీ అసాధారణ నాయకత్వం 21వ శతాబ్దంలో బలమైన, సౌభాగ్యవంతమైన, సమ్మిళిత భారతదేశం కోసం పునాదులు వేసిందని పేర్కొన్నారు. భావి తరాలకు ఉపయోగపడేలా వివిధ రంగాల్లో ఆయన అమలు చేసిన విధానాలు దేశంలోని ప్రతి పౌరుడిని, ప్రతి ఒక్కరి జీవితాన్ని తాకాయన్నారు.

వాజ్‌పేయి దివంగతులు కావడం తనకు వ్యక్తిగతంగా చాలా నష్టమని మోదీ వాపోయారు. ఈ నష్టాన్ని భర్తీ చేయడం సాధ్యం కాదన్నారు. తనకు వాజ్‌పేయితో లెక్కలేనన్ని గొప్ప జ్ఞాపకాలు ఉన్నాయన్నారు. తన వంటి కార్యకర్తలకు ఆయన గొప్ప ప్రేరణగా నిలిచారన్నారు. ఆయన పదునైన మేధాశక్తి, అద్భుతమైన హాస్య చతురతలను ఎప్పటికీ గుర్తుంచుకుంటానన్నారు.

అటల్‌జీ పట్టుదల, పోరాటాల వల్లే బీజేపీ ఒక్కో ఇటుక పేర్చుకుంటూ నిర్మితమైందని మోదీ అన్నారు. బీజేపీ సందేశాన్ని చాటేందుకు దేశవ్యాప్తంగా ఆయన పర్యటించారన్నారు. ఆయన కృషి వల్లే నేడు బీజేపీ దేశంలోని జాతీయ రాజకీయాల్లో, వివిధ రాష్ట్రాల్లో బలమైన శక్తిగా ఎదిగిందని పేర్కొన్నారు.

## మహాభినిష్క్రమణ

చూసేందుకు ప్రధాని ప్రోటోకాల్ నిబంధనల్నీ పక్కనబెట్టారు. బుధవారం ఉదయమే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ తన ప్రసంగంలో.. కశ్మీర్ సమస్య దివంగతులు కావడంతో ఓ శకం ముగిసిందని పేర్కొన్నారు. ఆయన దశాబ్దాలుగా దేశం కోసం జీవించారని, అత్యంత శ్రద్ధాసక్తులతో దేశానికి సేవ చేశారని పేర్కొన్నారు. పరిష్కారం విషయంలో వాజపేయి మార్గాన్ని అనుసరిస్తానని చెప్పడం, ఆయన చెప్పిన మాటల్ని ఉటంకించడం గమనార్హం.

***2009 నుంచి అనారోగ్యంతో..***

వాజపేయి 2005 డిసెంబరులో క్రియాశీల రాజకీయాలకు స్వస్తి చెబుతున్నట్లు ప్రకటించారు. 2009 ఎన్నికల్లో తాను పోటీ చేయనని ఆయన ముందే చెప్పారు. అప్పటిదాకా తాను ప్రాతినిధ్యం వహించిన లఖ్‌నవ్ నుంచి ఆ ఎన్నికల్లో పోటీ చేసిన లాల్‌జీ టాండన్‌ను బలపరుస్తూ నియోజకవర్గ ప్రజలకు లేఖ రాశారు. అనారోగ్య కారణాల వల్ల ప్రచారానికి కూడా రాలేకపోతున్నానని పేర్కొన్నారు. అనంతరం 2009 ఫిబ్రవరి 6న వాజపేయికి ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ రావడంతో ఎయిమ్స్‌లో చేరి.. కొంతకాలానికి డిశ్చార్జి అయ్యారు. ఆ తర్వాత కొద్ది రోజులకు ఆయన గుండెపోటు, పక్షవాతం రావడంతో మాట దెబ్బతిన్నది. ఆపై జ్ఞాపకశక్తి కోల్పోయారు. క్రమంగా మధుమేహం తీవ్రతరమైంది. మూత్రపిండాల ఇన్ఫెక్షన్ కారణంగా ఆయన కిడ్నీల్లో ఒకదానిని గతంలోనే తొలగించారు. కాగా మూత్రపిండాలు దెబ్బతినడం వల్లనే జూన్ 11న ఆయన మళ్లీ ఎయిమ్స్‌లో చేరారు. వాజపేయి కోలుకుంటున్నారని, డిశ్చార్జి చేస్తామని ఎయిమ్స్ ప్రకటించినప్పటికీ.. ఆరోగ్య పరిస్థితి కుదుట పడలేదు.

***శత్రుదేశం వెన్నులో వణుకు పుట్టించిన వాజ్‌పేయి***

ఓ శిఖరం ఒరిగింది. భారత జాతిని అభివృద్ధి పథాన నడిపించిన సేనాని ఇక లేరు. నూతన విదేశాంగ విధానాల అపర చాణుక్యుడు ఇక కనిపించరు. శత్రుదేశం వెన్నులో వణుకు పుట్టించిన కార్గిల్ విజయుడు స్వర్గానికేగారు. ప్రొక్రాన్ అణుపరీక్షలు నిర్వహించి భారతజాతి దమ్మును సగర్వంగా ప్రపంచానికి చాటిన వీరుడు, భరత మాత ముద్దుబిడ్డ, భారత జాతి మేలిమి రత్నం అటల్ బిహారీ వాజ్‌పేయి దివికేగారు. పార్టీలు పక్కనపెట్టి అందరి మనసులు గెలిచారు. కత్తులు దూసి కుట్రలు, కుతంత్రాల మఖిలితో మగ్గిపోయే భారత రాజకీయంలో భావుకతను గుబాళింపజేశారు. సుతిమెత్తగా కనిపిస్తూనే లక్షల టన్నుల బరువుతో మెత్తినట్టు సమాధానం చెప్పడం తనఒక్కడికే సాధ్యమని వాజ్‌పేయి నిరూపించారు.

అయితే ఏకపార్టీ... లేదంటే కుమ్ములాటలతో కూలిపోవడం అలవాటైన రాజకీయానికి వాజ్‌పేయి అనుసంధానం నేర్పించారు. సంకీర్ణాన్ని నిర్మించవచ్చని కూడా అప్పటి వరకు ఎవరూ ఊహించనేలేదు. మాటలతో సాధ్యం కాదని, ఓసారి పడినా, మళ్లీ లేచి నిలబడడమేకాదు... నిలబడి తాను పార్టీని రాజకీయాన్ని అని నిరూపించిన కొత్త పంథా వాజ్‌పేయిది. అందుకే వాజ్‌పేయి సారథ్యం ఓ అనన్య సామాన్యం.. అనితర సాధ్యం...

***నేటి సాయంత్రం అంత్యక్రియలు..***
***1.5 ఎకరాల్లో స్మృతి వనం!***

నవభారత నిర్మాణ భీష్ముడు, బీజేపీ కురువృద్ధుడు, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కన్నుమూశారు. ఆయన వయసు 93 సంవత్సరాలు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వాజ్‌పేయి ఆగస్టు 16న సాయంత్రం 5.05 గంటలకు న్యూఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. అటల్ జీ మృతితో యావత్తు భారతావని దుఃఖసాగరంలో మునిగిపోయింది. బీజేపీ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద దిక్కును కోల్పోయారు. వాజ్‌పేయి మృతికి రాజకీయ ప్రముఖుల నుంచి సినీ తారలకు వరకు తమ సంతాపాన్ని తెలియజేస్తున్నారు. కాగా, వాజ్‌పేయి అంత్యక్రియలను నేటి సాయంత్రం నిర్వహించనున్నారు. అటల్ భౌతికకాయాన్ని శుక్రవారం ఉదయం 9 గంటల వరకు న్యూఢిల్లీలోని కృష్ణమీనన్ మార్గంలో ఉన్న ఆయన నివాసంలో ఉంచుతారు. అనంతరం బీజేపీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటల వరకు ప్రజల సందర్శనార్థం బీజేపీ కేంద్ర కార్యాలయంలో వాజ్‌పేయి భౌతికకాయాన్ని ఉంచుతారు. అనంతరం బీజేపీ కేంద్ర కార్యాలయం నుంచి వాజ్‌పేయి అంతిమయాత్ర ప్రారంభమవుతుంది. సాయంత్రం రాష్ట్రీయ స్మృతి స్థల్‌లో అంత్యక్రియలు నిర్వహిస్తారు.

***1.5 ఎకరాల్లో స్మృతి వనం***

ఇదిలా ఉండగా, వాజ్‌పేయి సమాధి కోసం స్మృతి స్థల్ వద్ద 1.5 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తున్నట్లు సమాచారం. మరోవైపు వాజ్‌పేయి మృతికి సంతాపంగా కేంద్ర ప్రభుత్వం నేడు జాతీయ సెలవును ప్రకటించింది. అలాగే వారం రోజులపాటు దేశ వ్యాప్తంగా సంతాప దినాలుగా పాటించనున్నట్లు వెల్లడించింది.

## రాజన్న రాజ్యాన్ని స్థాపిస్తా

ప్రారంభమై ములగపూడి గ్రామ శివారు వరకు సాగింది. జగన్ వెంట ప్రజలు అనూహ్యంగా నడిచారు. సుమారు 40 నిమిషాల వరకు ఈ పాదయాత్ర సాగింది. అనంతరం జగన్ పాదయాత్రను ముగించుకొని హైదరాబాద్ వెళ్లేందుకు రాజమండ్రికి పయనమయ్యారు. ఆయన వెంట విశాఖ జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్‌నాధ్, అనకాపల్లి పార్లమెంట్ కన్వీనర్ వరుదు కళ్యాణి, నర్సీపట్నం, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తలు పెట్ల ఉమాశంకర గణేష్, కరణం ధర్మశ్రీ, నాయకులు అంకంరెడ్డి జమీలు, వైసిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత యువతను అంతరిక్షానికి పంపుతా

వ్యాఖ్యానించారు. రాబోయే 40 నెలల్లో ఈ ప్రాజెక్టు కోసం రూ.9,000 కోట్లు వెచ్చించనున్నట్లు చైర్మన్ శివన్ పేర్కొన్నారు. ఇంటర్ కాస్మోస్ ప్రోగ్రామ్‌లో భాగంగా సోవియట్ యూనియన్ (ఇప్పటి రష్యా) 1984, ఏప్రిల్ 2న ప్రయోగించిన సూయజ్-టీ11 నౌక ద్వారా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ పైలెట్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లారు.

# జీవీఎంసీ సిబ్బంది అత్యుత్సాహం






విశాఖపట్నం : విశాఖ వైసీపీ యువజన అధ్యక్షుడు కొండా రాజీవ్ గాంధీ జన్మదినం ఆగస్టు 15 సందర్భంగా వైసీపీ కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు, అయన అనుచరులు విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకున్నారు.16 తారీకు ఉదయాన్నే 24 గంటలు గడవక ముందే జీవీఎంసీ వారు అత్యుత్సాహంతో ఫ్లెక్సీలు తొలగించడం ఉదయాన్నే మొదలు పెట్టారు.

పర్మిషన్ లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వాటిని తొలగించి అపరాధ రుసుము వేస్తారు కానీ ఆలా చేయకుండా 50 ఫ్లెక్సీలు తొలగించి వాటిని నుజ్జు నుజ్జు చేసి మూలన పడివేసారు. ఇది కేవలం వివక్షతో చేసిన పనే వైసీపీ కార్యకర్తలు, యువజన విభాగం నాయకులు గగ్గోలు పెడుతున్నారు. అదే నియోజకవర్గంలో టీడీపీ జనసేన వారు నెలలు తరబడి ఫ్లెక్సీలు ఉంచుకున్న కనీసం అటువైపు కూడా కన్నెత్తి చూడని జీవీఎంసీ కేవలం వైసీపీ ఫ్లెక్సీలను తొలగించడం అన్యాయం అన్నారు.జీవీఎంసీ సిబ్బంది అత్యుత్సాహం వెనుక రాజకీయ వత్తిడులు ఉన్నాయా లేక మరే స్వలాభాలకోసమైన జీవీఎంసీ సిబ్బంది ఈ పనిచేసి ఉంటారా అనే అనుమానం తలత్తేక మానడంలేదు. ఏది ఏమైనా కక్షపూరితంగానే ఫ్లెక్సీలు చింపేసి ఫ్రేములు నుజ్జు నుజ్జు చేసారని దక్షిణ నియోజకవర్గం ప్రజలు అనుకుంటున్నారు. కొండా రాజీవ్ గాంధీ జన్మదినం సందర్భంగా ఫ్లెక్సీలు పెట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా 12 రోజులు ముందు నుండే అప్లికేషన్ పెట్టుకున్న జీవీఎంసీ ఆఫీస్ చుట్టూ తిప్పించుకున్నారే తప్ప చివరికి వచ్చేసరికి ఆ సదరు అప్లికేషన్ ఏ సెక్షన్ లో ఉందోకూడా చెప్పలేని దయనీయ పరిస్థితులలో జీవీఎంసీ సిబ్బంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారో మనం అర్థం చేసుకోవచ్చు.

# బాలింతలు తగు జాగ్రత్తలు వహించాలి

## ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ గృహసందర్శన

నర్సీపట్నం : సీజనల్ వ్యాధులు చిన్నారులకు సోకకుండా పొడి ప్రదేశాల్లోనే ఉంచాలని ఐసిడిఎస్ సిడిపిఒ ఎం.శ్రీకళ బాలింతలకు సూచించారు. గురువారం గృహ సందర్శనలో భాగంగా పలువురు బాలింతలకు ఆరోగ్య సిబ్బందితో కలిసి సూచనలు చేశారు. పరిసరాలు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎల్లప్పుడు పొడి వస్త్రాలలో పిల్లల్ని ఉంచాలన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు, దారమల్లేశ్వరి, రాజులమ్మ పాల్గొన్నారు.

# సమస్యల తెలుసుకునేందుకే గ్రామదర్శిని

గొలుగొండ : సమస్యలు తెలుసుకునేందుకే గ్రామదర్శిని కార్యక్రమమని ఎమ్మెల్సీ సువర్ణరాజు అన్నారు. మండలంలో గురువారం చోద్యం గ్రామంలో గ్రామదర్శిని కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులను నివారించాలని పలువురు గ్రామస్తులు ఎంపిడిఒకు తెలిపారు. గ్రామస్తులు తెలియజేసిన సమస్యలు మేరకు వెంటనే పరిష్కరించాలని విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆయన ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబేద్కర్, ఈఒపిఆర్‌డి త్రిమూర్తులు పలు శాఖల మండల అధికారులు పంచాయతీ కార్యదర్శి జె.రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమస్యలపై కృషి పెంచాలి

### ఐద్వా నగర అధ్యక్షుడు వై. సత్యవతి



విశాఖపట్నం: మహిళల సమస్యలపై ఐద్వా కార్యకర్తలంతా కృషి పెంచాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ( ఐద్వా ) విశాఖ నగర అధ్యక్షురాలు వై. సత్యవతి పిలుపునిచ్చారు. గురువారం మద్దిలపాలెం మహిళా సంఘం మహా సభ పిఠాపురం కాలనీ జోన్ ఆఫీస్‌లో జరిగింది. దీనికి సత్యవతి ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు రక్షణగా ఉంటాయని, డ్వాక్రా గ్రూపులకు రుణ మాఫీ చేస్తామని అనేక వాగ్దానాలు చేసి వాటిని విస్మరించాయని ఎద్దేవా చేశారు. యువతులపై అ(హ)త్యాచారాలు విపరీతంగా పెరిగి పోతున్నాయని విమర్శించారు. మౌలిక వసతులు లేక మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక మహిళలంతా వారి సమస్యల నివారణకు కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సభకు శ్రామిక మహిళా యూనియన్ నాయకులు పి. మణి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా ఎ.వి. పద్మావతి, కో-కన్వీనర్‌గా కె. కుమారి, కమిటీ సభ్యులుగా బేగం, రమణమ్మ, ధన, భారతి, పద్మావతి, మౌనిక, సరోజిని, విజయ, శివకుమారి, దివ్య, సుబాన్ బీబీ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

# న్యూయార్క్ రాయిస్ సదస్సు ప్రత్యేక అతిథిగా 'గీతం' లెక్చరర్



సాగర్‌నగర్: న్యూయార్క్ లోని ప్రిన్స్‌టన్‌లో గల ప్రతిష్ఠాత్మక సంస్థ రీసెర్చి అసోసియేషన్ ఫర్ ఇంటర్ డిసిప్లినరీ స్టడీస్ (రాయిస్) ఈ నెల 22.23 తేదీలలో నిర్వహించనున్న 10వ అంతర్జాతీయ సమావేశాలకు ప్రత్యేక అతిథిగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమ్.రామోహన రావు ఆహ్వానాన్ని అందుకున్నారు.

మేనేజ్‌మెంట్ విద్యాబోధనలో 21 సంవత్సరాల సుదీర్ఘ బోధనా అనుభవం గల డాక్టర్ రామోహన రావు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో 18కి పైగా పరిశోధనా పత్రాలు సమర్పించారు. అయిదు పుస్తకాలను సహితం రచించిన డాక్టర్ రామోహనరావు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు మహిళా స్వయం సహాయిక సంఘాలు, సంప్రదాయ మత్స్యకారుల ఆర్థిక స్థితిగతులు, కరవు సమయంలో సంక్షేమ కార్యక్రమాలు, అమలుతీరు, భారతీయ బ్యాంకింగ్ రంగం -నిరర్థక ఆస్తులు, విశాఖ స్టీల్ ప్లాంట్ నిర్వాసితుల పునరావసం, విశాఖ ఓడరేవు నుంచి సముద్ర ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలు, విశాఖలో నీటి అవసరాలు అనే సామాజిక అంశాలపై డాక్టర్ రామోహన రావు పలు అద్యయన పత్రాలను గీతంలో వెలువరించారు.మేనేజ్‌మెంట్ రంగంతో పాటు సామాజిక శాస్త్రాలు, అంతర్‌విభాగ అద్యయనాలపై జరుగుతున్న ప్రిన్స్‌టన్ అంతర్జాతీయ సమావేశాల నిర్వహకుల దృష్టిని డాక్టర్ రామ మోహనరావు అద్యయనాలు ఆకర్షించడంతో ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు.

# భూ కబ్జాలకు నిలయంగా దేవరాపల్లి

- పేదల పట్టాలకు స్థలాలు కరవు
- ప్రభుత్వ భవనాల నిర్మాణానికి దక్కని చోటు
- చోద్యం చూస్తున్న ఆధికారులు
- సిపిఎం నాయకుల ఆరోపణలు

దేవరాపల్లి :మండల కేంద్రం దేవరాపల్లి భూ కబ్జాలకు నిలయంగా మారింది .స్థానిక సిటు కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి .వెంకన్న , మండల కార్యదర్శి సిహెచ్ .రాజు విలేకరులతో మాట్లాడారు. దేవరాపల్లిలో వందలాది మంది పేదల ఇల్లు స్థలాలకు ప్రభుత్వ స్థలాలు లేవని చెబుతున్న ఆధికారులు కబ్జాదారులకు మాత్రం ఎలా సహకరిస్తున్నారని అరోపించారు 2007లో కరణం ధర్మశ్రీ హయాంలో కొంత మందికి ఇల్లు స్థలాలు ఇస్తే అది చెల్లదంటూ పంచాయితీ కొర్రు వేసిందన్నారు . సర్వే నెంబర్ 20లో పేదలకు ఇచ్చిన స్థలాలను అప్పగించలేదు .సరి కదా దేవరాపల్లికి నవోదయ ,మోడల్ స్కూల్ ,డిగ్రీ కాలేజీ ,స్పోర్ట్స్ స్కూలు మంజూరయిన భవనాలు నిర్మించడానికి స్థలాలు లేవని చేతులెత్తేసిన ఆధికారులు ,నూటొక్క ద్వారం వద్ద నుయ్యి కప్పి

అమ్ముకోవడానికి ,పాత కోపరేటివ్ సొసైటీ స్థలం రికార్డులు మార్పులు చేసుకుని అమ్ముకోడానికి రంగం సిద్దం చేస్తున్నా సంబందిత ఆధికారులు హడావిడి చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు .పాత డంపింగ్ యార్డులో ఇల్లు పట్టాలు ఇచ్చిన వారికి స్థలాలు లేవన్నారు .మరో ప్రభుత్వ భుమి కోర్ట్ వివాదంలో ఉన్నప్పటికీ ఆక్రమణ దారులు మాత్రం విచ్చలవిడిగా చేపల పెంపకం చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు . ఆధికారులు భూ ఆక్రమణ దారులకు ఎలా సహకరిస్తున్నారో బహిరంగంగా సమాధానం చెప్పాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున అందోళన చేపడతామని వారు హెచ్చరించారు .

## క్రాస్ రోడ్ ఫిట్నెస్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యేలు



కంచరపాలెం : స్థానిక జీవీఎంసీ 40 వార్డు పరిధి పంజాబ్ టల్ కూడలి సాయినగర్ వద్ద క్రాస్ రోడ్ ఫిట్నెస్ జిమ్ ద్వితీయ బ్రాంచ్ గురువారం ప్రారంభమైంది .ఈ మేరకు ఎమ్మెల్యేలు పి గణబాబు, వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా ఈ జిమ్ ను ప్రారంభించారు .ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేసి జిమ్ లో ఉన్నటువంటి పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ

ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రతి మనిషి యోగాతో పాటుగా వ్యాయామం చేయాలి .రోజువారి ఉపాధి రీత్యా తమ తమ ఆరోగ్య పరిస్థితిని బట్టి వ్యాయామం తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ చేయాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు .ప్రతిరోజూ కనీసం ఒక గంట వ్యాయామం చేసినా తమ ఆరోగ్య పరిస్థితులను కాపాడుకోవచ్చని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈనేపద్యంలో జిమ్ లో ఉన్న అధునాతన ఈ పరికరాల ద్వారా త్వరతగతిన ఊబకాయం ఆరోగ్య పరిస్థితుల నుండి బయటపడవచ్చని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ జిమ్ మేనేజింగ్ పార్టనర్ వివేక్, జియ్యని విజయ్ కార్తీక్ ( కుట్ట ) మరియు జిమ్ సిబ్బంది పాల్గున్నారు .

## అల్లిపురంలో ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖ సిటీ: రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి గురువారం 30వ వార్డు అల్లిపురంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు. ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీల సమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. అల్లిపురంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానికలలో ఆధిక శాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా గురువారం 250 మందికి దంత పరీక్షలు, 200 మందికి కంటి వైద్య పరీక్షలు, 220మందికి స్త్రీ సంబంధిత పరీక్షలు 250 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు దాసరి దుర్గారెడ్డి, దాసరి సన్యాసమ్మ, బండారు శ్రీధర్, ఎ.జగ్గారావు, ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేశాలకు గడువు పొడిగింపు

విశాఖపట్నం: ఇగ్నో జూలై 2018 సెషన్‌కు డిగ్రీ, మాస్టర్స్ మరియు అన్ని డిప్లమాలకు ఆఖరు తేదిని పొడిగించింది. ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) జులై 2018 గాను మాస్టర్స్, బాచిలర్ డిగ్రీ మరియు డిప్లొమా ప్రోగ్రామ్స్ లలో ప్రవేశానికి ఆఖరు తేదీని 31.08.2018 వరకు పొడిగించారు. ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా మరియు యానాంలలో నివసించు అభ్యర్ధులు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. అభ్యర్థులు కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి తమ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తులు అధ్యయన కేంద్రాలలో/ప్రాంతీయ కేంద్రములో లభించును. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఇగ్నో విశాఖపట్నం కేంద్రానికి పంపించాలి.

**ఇగ్నోలో హిజ్రాలకు ఫీజ్ మినహాయింపు:**

హిజ్రాలు ఉన్నత విద్యను అభ్యసించటంలో తోడ్పడే దిశగా ఇగ్నో హిజ్రాలకు అన్ని కోర్సులలో (పి .జి, డిగ్రీ, డిప్లొమో మరియు సర్టిఫికెట్ కోర్సులు) పూర్తి ఫీజ్ మినహాయింపు ఇవ్వటం జరుగుతున్నది. అటువంటి అభ్యర్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో గుర్తింపబడిన వైద్యుడు జారీ చేసిన ధ్రువపత్రాన్ని మరియు ఆధార్ కార్డుతో కలిపి జమ చేయవలెను.

## హాస్టల్స్‌లో మెరుగైన వసతులు కల్పిస్తాం

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



ఆంధ్రవిశ్వవిద్యాలయం : హాస్టల్స్‌లో మెరుగైన వసతులు కల్పించే దిశగా పనిచేస్తామని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. బుధవారం రాత్రి ఆయన వర్సిటీలో పలు హాస్టల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజ్ఞాపనలు ఆయన పరిశీలించారు. హాస్టల్ పైకప్పులు కారిపోతున్నాయని, ప్రస్తుతం ఉన్న శౌచాలయాలు సరిపోవడం లేదని విద్యార్థులు వీసీకి తమ సమస్యలు వివరించారు. ఇప్పటికే హాస్టల్స్‌లో అవసరమైన శౌచాలయాలను నిర్మించాలని సూచించడం జరిగిందని వీసీ తెలిపారు. హాస్టల్ పైకప్పులకు సైతం మరమ్మత్తులు చేస్తామని విద్యార్థులకు చెప్పారు. వీటిపై సత్వరం చీఫ్ ఇంజనీర్‌తో మాట్లాడి పనులు ప్రారంభించాలని రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్‌ను సూచించారు.

## *గొలుగొండపేట వైద్య శిబిరంలో 100 మందికి పరీక్షలు*

నాతవరం : గొలుగొండపేటలో గురువారం వైద్య శిబిరం నిర్వహించినట్లు నాతవరం పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అనూషరావు తెలిపారు. రక్తపూతలు సేకరించారు. 15 మందికి జ్వరాలు గుర్తించి మందులు ఇచ్చారు. గ్రామంలో పరిస్థితి బాగానే ఉందని ఆమె తెలపారు. ప్రస్తుతం సీజన్‌ని బట్టి ప్రజలు పరిశుభ్రంగా పొడి వాతావరణంలో ఉండాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రతపై దృష్టిసారించాలన్నారు. మాజీ సర్పంచ్ సత్యనారాయణ, అంగన్వాడీలు, ఆశలు పాల్గొన్నారు.

## *27న మండల సమావేశం*

కొయ్యూరు : మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ రహమాన్ తెలిపారు. మండల అధ్యక్షుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు. తాజా మాజీ సర్పంచ్‌లకు అదే రోజు సన్మానం చేస్తామని తెలిపారు.

# ఎస్డీఐలో ప్రారంభమైన స్వచ్ఛతా పక్షోత్సవాలు

ఆరిలోవ: హిందుస్తాన్ పెట్రోలియం కార్పోరేషన్ వారు స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ ద్వారా నిర్వహిస్తున్న స్వచ్ఛతా పక్షోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. సంస్థ ఇంచార్జ్ సీ.వీ.నరసింహ దాసు ముఖ్య అతిథిగా పాల్గొని, యువత మనసును స్వచ్ఛంగా మలచుకుంటే ఎన్నేన్నో విజయాలకు అదే మూలమవుతుందని అకాక్షించారు. ఆగస్టు 31 వరకు వివిధ వర్గాలకు చేరేలా ప్రతి రోజూ ఉపయుక్త కార్యక్రమాలను రూపొందించినట్లు వివరించారు. తనున్న పరిసరాలనే తన ఇంటితో సమానంగా భావించిన నాడు స్వచ్ఛతా భావం పెంపొందుతుందని సీనియర్ మేనేజరు మహేష్ అన్నారు. మేనేజరు పల్లి శ్రీనివాస రావు స్వచ్ఛత ఆవశ్యకతను వివరించి అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. 400 మంది విద్యార్ధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లివ్వాలి



విశాఖపట్నం: ఇల్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నుండి అస్సాం గార్డెన్స్ వరకు పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా ఆగస్టు 27న ఛలో జివిఎంసిని జయప్రదం చేయాలని వారు కోరారు. గురువారం సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి ఈ విషయమై కరపత్రాలు పంపిణీ చేశారు.ల

సిపిఎం జోన్ కమిటీ కార్యదర్శి ఎం. సుబ్బారావు మాట్లాడుతూ ఇళ్లు లేని పేదలందరికీ ఇళ్లు ఇస్తామని ఎన్నికల ముందు హామీ గుప్పించి ఓట్లు వేసిన తరువాత తాత్సారం చేయడం సిగ్గుచేటని, దుర్మార్గమని విమర్శించారు. హుదూద్‌లో ఇళ్లు కోల్పోయిన పేదవారికి మాత్రం ఇప్పటి వరకు ఇళ్లు మంజూరు కాలేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేదలంటే చిన్నచూపెందుకు? అని నిలదీస్తున్నారు. విశాఖ జిల్లాలో ఇల్లు లేని పేద వారు సుమారు రెండు వేల మంద ఉన్నారని, ఇప్పటికీ ఇంటి స్థలానికి దరఖాస్తులు ఎన్ని పెడుతున్నా పట్టించుకునే నాధుడే లేడని కోపోద్రిక్తులయ్యారు.

జగదాంబ జోన్ కమిటీ సభ్యుడు రాజు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న ఇళ్ల కేటాయింపులో అనేక అక్రమాలు జరుగుతున్నాయని, వీటిని నివారించి పేదవారిని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జోన్ నాయకులు ఎం. సూరీడు, కె. నర్సింగరావు, ఈశ్వరరావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి పోటెత్తనున్న కృష్ణమ్మ

హైదరాబాద్ : కృష్ణమ్మ పోటెత్తుతున్నది.. ఒకవైపు తుంగభద్ర.. మరోవైపు నారాయణ్‌పూర్ ప్రాజెక్టులు దాటి శ్రీశైలం వైపుగా పరుగులు తీస్తున్నది. రెండు మూడు రోజుల్లో రెండువైపుల నుంచి వచ్చే జలాలతో శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి పెరగనున్నది. ఎగువన కురిసిన భారీవర్షాలతో ఆల్మట్టికి భారీ వరద వచ్చి చేరుతున్నది.సాయంత్రానికి ఆల్మట్టి ప్రాజెక్టుకు 1.11 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 1.26 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. నారాయణ్‌పూర్‌కు లక్ష క్యూసెక్కుల జలాలు వస్తుండగా, లక్షకు పైగా క్యూసెక్కుల అవుట్‌ఫ్లో నమోదవుతున్నది. జూరాలకు 90 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుకున్నది. గురువారం ఇది మరింత పెరగనున్నదని అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు తుంగభద్ర వరద ఉధృతి గంట గంటకూ పెరుగుతూ వస్తున్నది. 1.55 లక్షల క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో నమోదు అవుతుండగా, ఇది రెండు లక్షల వరకు పెరిగే అవకాశాలున్నాయని కేంద్ర జలసంఘం

ముందస్తు అంచనా వేసింది. సుంకేశుల జలాశయానికి 1.14 లక్షల ఇన్‌ఫ్లో వస్తుండగా.. 18 గేట్లు ఎత్తి 1.12 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మంత్రాలయం వద్ద 310 మీటర్ల హెచ్చరికస్థాయిని దాటి తుంగభద్ర ప్రవహిస్తున్నది. ఇక్కడ 310.94 మీటర్ల ప్రవాహం నమోదవుతున్నది. వరద ప్రమాదకరస్థాయి 312 మీటర్లు కూడా దాటవచ్చని సీడబ్ల్యూసీ ముందస్తు హెచ్చరికలు జారీచేసింది.

శ్రీశైలం జలాశయానికి బుధవారం సాయంత్రానికి 82 వేల క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా, గురువారం నుంచి ఇది క్రమంగా పెరగనున్నదని, రెండుమూడు రోజుల్లో 2.50 లక్షల క్యూసెక్కులకు పైగా ఇన్‌ఫ్లో నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నాలుగైదు రోజులు ఇదేస్థాయిలో వరద కొనసాగితే శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారనున్నది. ఆపై వచ్చే వరదతో నాగార్జునసాగర్‌కు జలకళ రానున్నది.వాతావరణశాఖ ముందస్తు అంచనాల ప్రకారం సెప్టెంబర్ ముగిసేలోపు మరో రెండు, మూడు దశల్లో మంచివర్షాలు (స్పెల్స్) ఉన్నందున.. ఈసారి నాగార్జునసాగర్‌లో కనీస నీటినిల్వ 200-250 టీఎంసీల వరకు చేరుకుంటుందని అంచనా. మరోవైపు గోదావరిలోనూ వరద ఉధృతి కొనసాగుతున్నది. శ్రీరాంసాగర్‌కు ఇన్‌ఫ్లో 5,296 క్యూసెక్కులు వస్తుండగా, నీటినిల్వ 17.46 టీఎంసీలకు చేరుకుంది. ఎల్లంపల్లికి 7,700 క్యూసెక్కులకు పైగా వరద వస్తున్నది. భద్రాద్రి జిల్లా చర్ల మండలం తాలిపేరు నాలుగు గేట్లు ఎత్తి 7,550 క్యూసెక్కులు, అశ్వారావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి 2,820 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కిన్నెరసాని రిజర్వాయర్ నీటి మట్టం 406 అడుగులకు చేరడంతో ఒక గేటు ఎత్తి 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నారు.

## ఉత్తమ ఈఒపిఆర్‌డిగా మహేష్

రావికమతం : జిల్లా ఉత్తమ పంచాయతీ విస్తరణాధికారిగా ఈఒపిఆర్‌డి మహేష్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయన ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. మండలంలోని పంచాయతీల్లో నూరుశాతం పారిశుధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, విధి నిర్వహణ తదితర ఏడు అంశాల్లో ఉత్తమ ప్రతిభ చూపినందుకు ఆయన్ను ఉత్తమ అధికారిగా ఎంపిక చేశారు.

## పాడి రైతు కుటుంబానికి చెక్కు అందజేత

నాతవరం : మండలంలో గునుపూడి గ్రామంలో హెరిటేజ్ పాడి రైతు వాసురెడ్డి సత్తిబాబు ఇటీవల సహజ మరణం పొందాడు. ఈ మేరకు గురువారం హెరిటేజ్ డెయిరీ మేనేజర్ బి.శ్రీనివాసరావు చేతుల మీదుగా రూ.25వేలను చెక్కును సత్తిబాబు కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ హెరిటేజ్ డెయిరీ ఎప్పుడు పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మిల్క్ ఎజెంట్ పివి.రమణమూర్తి, జి.సత్యనారాయణ, మిల్క్ సూపర్‌వైజర్ కె.నాయుడు, పాడి రైతులు పాల్గొన్నారు.

చదవండి
చదివించండి
**విజయభాను**

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**
**అద్దెకు వాహనము**
టెండరు ప్రకటన నెం. WAT-RSO-TENDER-15-2018, తేదీ. 07.08.2018
పని పేరు మరియు ప్రదేశం: కొత్తవలస/మల్లివీడు వద్ద రిలీవింగ్ క్రూ కొరకు విశాఖపట్నం వద్ద క్రూ మరియు గార్డును వారి లైను బాక్సులను రవాణా చేయుట కొరకు 2 నెంబర్లు టాటా సుమోలు (నాన్-ఎసి) లేదా తత్ సమాన రోడ్డు వాహనములు డ్రైవరుతోపాటు రౌండ్ ది క్లాక్ (24 గంటలూ) సర్వీసునకు రెండు సంవత్సరాల కాలంనకు అద్దెకు సరఫరా చేయుట. (10వ & 11వ వాహనములు).
టెండరు విలువ: (₹) 35,42,532.66, బయానా: (₹) 70,860/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: (₹) 3,540/-, పని పూర్తి చేయు కాలం: రెండు సంవత్సరములు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 18.09.2018న 1500 గంటలు.
ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏవైనా అట్టి మాన్యువల్ ఆఫర్లు అందినచో తిరస్కరించబడతాయి.
టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి వివరాలు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (OP), విశాఖపట్నం
PR-317/J/18-19

# విజయభాను

## సంపాదకీయం

## విజ్ఞానశాస్త్రంలో మైలురాయి

అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) ఇటీవల సూర్యుడిపై పరిశోధనకు పార్కర్ సోలార్ ప్రోబ్ అంతరిక్ష నౌకను ప్రయోగించడం విశ్వశోధనలోనే కాదు, మొత్తం విజ్ఞానశాస్త్ర పరిశోధనలోనే మైలురాయి. ఈ మహా అగ్నిగోళం దరిదాపులకు వెళ్ళి అధ్యయనం సాగించడమంటే, మానవాళి పరిశోధనలు ఏమేరకు వృద్ధి చెందాయో అర్థం చేసుకోవచ్చు. సూర్యుడి ఉపరితలంపై కన్నా కూడా చుట్టూరా ఉండే కాంతి వలయం (కరోనా)లోనే అత్యధిక ఉష్ణోగ్రత ఉంటుంది. ఆ కాంతి వలయంలోకి ప్రవేశించి పరిశోధనలు సాగించడం అసాధారణం. అక్కడి దగడుకు మండిపోకుండా నిలిచి ఉండే విధంగా పార్కర్ సోలార్ ప్రోబ్‌ను రూపొందించడం కూడా పదార్థ విజ్ఞానశాస్త్ర రంగంలో సాధించిన పురోగతిని సూచిస్తున్నది. ఉష్ణకవచం సూర్యతాపం నుంచి కాపాడుతుంటే, నౌక లోపలి భాగం చల్లగా ఉంటుంది. ఈ పరిశోధనా క్రమంలో అంతరిక్ష నౌక గంటకు ఆరు లక్షల తొంభైరెండు వేల కిలోమీటర్ల వేగంగా దూసుకుపోవడం కూడా ఒక రికార్డే. ఏడేండ్ల పాటు సాగే ఈ పరిశోధనా క్రమంలో అంతరిక్ష నౌక శుక్రుడికి చేరువగా వస్తూ ఆ గ్రహ గురుత్వాకర్షణ శక్తిని చలనానికి ఉపయోగించుకుంటూ, సూర్యుడి కాంతి వలయంలోకి మరింత లోతుగా ప్రయాణిస్తూ ఉంటుంది. వచ్చే నవంబర్ నాటికి సూర్యుడి కాంతి వలయంలోకి ప్రవేశించి సూర్యుడి ఉపరితలానికి కోటిన్నర మైళ్ళ చేరువకు పోగలుగుతుంది. మానవ నిర్మితమైన వస్తువు ఇంత దగ్గరగా పోవుడు ఇదే మొదటిసారి. ఈ నౌక ఏడేండ్లలో 24 సార్లు సూర్యుడికి దగ్గరగా పోయి పరిశోధనలు సాగిస్తుంది. చివరగా 38 లక్షల మైళ్ళ సమీపానికిపోతుంది. ఈ క్రమంలో సూర్యుడికి సంబంధించిన అనేక అద్భుతాలలో మనకు ఏ మాత్రం అవగాహన వచ్చినా అదొక గొప్ప విజయమే. ఈ పరిశోధన తక్షణ ఫలితాల కన్నా, దీర్ఘకాలిక ప్రయోజనాల దృష్ట్యా విశేష ప్రాధాన్యం గలది. సూర్యుడు మనకు అత్యంత దగ్గరగా ఉన్న నక్షత్రం. సూర్యుడి దగ్గరికి ప్రయాణించి అధ్యయనం సాగించడం అంటే సుదూర నక్షత్రాలపై పరిశోధన సాగించినట్టే. సూర్యగోళంపై పరిశోధన వల్ల అనంత విశ్వంపై మన అవగాహన మెరుగుపడుతుంది. సూర్యుడి కాంతి వలయం నుంచే సౌర పవనాలు సౌరమండలమంతా విస్తరిస్తాయి. ఈ సౌర పవనాలు సౌరమండలం మేర ఒక బుడగ వంటి ప్రత్యేక పరిస్థితిని కల్పిస్తుంది. విశ్వంలోని పదార్థం ఇక్కడకు చేరకుం డా కవచాన్ని ఏర్పరచి సౌరమండలంలో సొంత ఆవరణాన్ని నెలకొల్పుతుంది. అయితే ఈ సౌరగాలుల ఉనికి, ప్రసరణ ఇప్పటికీ అంతు చిక్కని విషయమే. సూర్యుడి దాపులకు పోవడం సాధ్యం కాదు కనుక ఇంతకాలం భూమిపై నుంచి అంచనాలకు మాత్రమే పరిమితం కావలసి వచ్చింది. కానీ ఇప్పుడు సూర్యుడిని ముద్దాడినంత దగ్గరకు చేరుకొని ప్రయోగాలు చేయడం సాధ్యపడటం సంభ్రమాశ్చర్యాలను కలిగిస్తున్నది. సూర్యుడి భుగభుగల వెనుక గల కారణాలేమిటి? కాంతివలయంలో దాగిన రహస్యాలేమిటి? ఏ భౌతిక చర్యలు ఈ సూర్యుడి ఉపరితలంపైనా, కాంతి వలయంలోనూ ఉష్ణోగ్రతలను, వైవిధ్యాలను సృష్టిస్తున్నాయి? ఏ భౌతిక ప్రక్రియలు సౌరగాలులను సృష్టిస్తున్నాయి? వాటిని అతి బలంగా వీచేలా చేస్తున్నాయి? పార్కర్ సోలార్ ప్రోబ్ అంతరిక్ష నౌక సౌర గాలులు వెదజల్లే కాంతి వలయంలో మునకలేసే క్రమంలో ఇటువంటి అనేక రహస్యాల అంతు చిక్కవచ్చునని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. అయానులతో కూడిన సౌరగాలులు భూమి గురుత్వాకర్షణ క్షేత్రంపై ప్రభావం చూపుతాయి. మానవ నిర్మిత ఉపగ్రహాలను, కమ్యూనికేషన్ వ్యవస్థలను, పవర్ గ్రిడ్‌లను చిందరవందర చేస్తాయి. సౌరగాలులపై అవగాహన పెంచుకుంటే, సౌర తుఫానులను ముందే పసికట్టవచ్చునని శాస్త్రవేత్తలు అంటున్నారు. మానవ నిర్మిత అంతరిక్ష నౌక సూర్యుడి కాంతి వలయంలోకి వెళ్ళగలగడం ఇదే మొదటి సారి. కానీ ఇదే చివరిది మాత్రం కాదు. ఒకవైపు అమెరికాలోని ఫ్లోరిడా నుంచి పార్కర్ సోలార్ ప్రోబ్ అంతరిక్షనౌకను ప్రయోగిస్తుంటే, మరోవైపు యూరప్‌లోని శాస్త్రవేత్తలు యూకేలో సోలార్ అర్బిటర్ అనే మరో అంతరిక్ష నౌకను ప్రయోగించడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు. 2020 సంవత్సరంలో ఈ అంతరిక్ష నౌక నింగికెగిసి సూర్యుడి కాంతివలయంలోకి ప్రవేశిస్తుంది. అయితే నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ పోయినంత దగ్గరికి ఈ సోలార్ అర్బిటర్ పోదు. కాకపోతే సూర్యుడి ఉపరితలంపైకి తొంగిచూస్తే సరికొత్త పరికరాలను ఇందులో అమరుస్తున్నారు. ఈ యూరప్ నౌక అమెరికా నౌక పరిశోధనలకు పోటీ కాదు. పరిశోధనలో పరస్పర పూరకమైనది.

## వాజ్‌పేయీ మృతికి ప్రముఖుల సంతాపం

దిల్లీ: భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ దిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్సపొందుతూ గురువారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. ఆయన మృతిపట్ల రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ప్రధాని మోదీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

వాజ్‌పేయీ కన్నుమూత దేశ ప్రజలకు తీరనిలోటు. అటల్ జీ లేరన్న వార్త నన్నెంతగానో కలచివేసింది. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నా- **రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్**

అటల్ జీ లేరన్నది ఎంతో దుఖదాయకం. ఆయన ఇచ్చిన స్ఫూర్తి, ప్రేరణ, మార్గదర్శనం ప్రతి భారతీయుడికి అండగా ఉంటుంది. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఈశ్వరుణ్ని ప్రార్థిస్తున్నా- **ప్రధానమంత్రి నరేంద్ర మోదీ**

దేశం గొప్ప నాయకుడిని కోల్పోయింది. వాజ్‌పేయీ ప్రజల ఆదరాభిమానాలు, ప్రేమ చూరగొన్నారు- **కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ**

వాజ్‌పేయీ మరణంపై స్పందించేందుకు మాటలు రావట్లేదు. వాజ్‌పేయీ సీనియర్ నాయకుడు మాత్రమే కాదు.. 64 ఏళ్లుగా మంచి మిత్రుడు. ఆర్‌ఎస్‌ఎస్‌లో ప్రచారక్‌గా చేరినప్పటి నుంచి వాజ్‌పేయీతో అనుబంధం ఉంది- **భాజపా అగ్రనేత, ఎల్.కె.అడ్వాణీ**

దేశం గొప్ప రాజనీతిజ్ఞుడిని కోల్పోయింది. భారత రాజకీయ బీష్ముడు వాజ్‌పేయీ. ఉదారవాది, మానవతావాది, కవి, సిద్ధాంత కర్త, వక్త, అత్యుత్తమ పార్లమెంటేరియన్. ఒక్క ఓటుతో ప్రభుత్వం పడిపోయినా చలించని మేరునగధీరుడు - **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

## నిజమైన రాజనీతిజ్ఞుడు ఇక లేరు

### మంత్రి కేటీఆర్

హైదరాబాద్: భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇక లేరు. ఆయన గురువారం సాయంత్రం ఎయిమ్స్‌లో తుది శ్వాస విడిచారు. దీంతో దేశమంతా ఒక్కసారిగా మూగబోయింది. శోకసంద్రంలో మునిగిపోయింది. పలువురు ప్రముఖులు వాజ్‌పేయితో తమకు ఉన్న బంధాన్ని నెమరువేసుకుంటున్నారు. ఆయనకు సంతాపం ప్రకటిస్తున్నారు. మంత్రి కేటీఆర్ వాజ్‌పేయికి సంతాపం ప్రకటించారు. నిజమైన రాజనీతిజ్ఞుడు మరణించారని ఆయన ట్వీట్ చేశారు. నాయకుడు అనే పదానికి నిజమైన నిర్వచనం వాజ్‌పేయి అని.. ప్రసంగాల్లో వాజ్‌పెయి దిట్టఅని.. మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. మన దేశ అభివృద్ధిలో పాలుపంచుకునే భవిష్యత్తు తరాలు ఆయన్ను గుర్తుంచుకుంటాయని మంత్రి తెలిపారు.

## భారత క్రికెట్‌కు నిజమైన సేవకుడు

### అజిత్ వాడేకర్‌కు నివాళులు

దిల్లీ: దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భారత క్రికెట్ జట్టు మాజీ సారథి అజిత్ వాడేకర్(77) కన్నుమూశారు. వాడేకర్ మృతి పట్ల రాష్ట్రపతి, ప్రధానితో పాటు పలువురు మాజీ, ప్రస్తుత క్రికెటర్లు సంతాపం వ్యక్తం చేశారు.

చాలా విచారకరమైన వార్త. 1971లో కరేబియన్, ఇంగ్లాండ్ గడ్డపై వాడేకర్ నాయకత్వంలో భారత్ టెస్టు సిరీస్‌లు గెలిచింది. భారత్‌కు ప్రాతినిధ్యం, నాయకత్వం వహించిన గొప్ప ఆటగాళ్లలో వాడేకర్ ఒకరు. ఆయన కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను: **రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్.**

క్రికెటర్, కెప్టెన్, కోచ్, మేనేజర్, సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా ఇలాంటి వ్యక్తులు చాలా అరుదుగా కనిపిస్తారు. భారత క్రికెట్‌కు నిజంగా గొప్ప సేవకుడు. ఆయన కుటుంబసభ్యులకు నా సంతాపం తెలియజేస్తున్నాను. ఓం శాంతి అజిత్ వాడేకర్ సర్: **వీరేంద్ర సెహ్వాగ్**

## వరదలతో అతలాకుతలమైన కేరళకు ముంచుకొస్తున్న మరో భారీ గండం !



తిరువనంతపురం: వరుణుడి ప్రతాపానికి కేరళ కకావికలమవుతోంది. ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిన కేరళ వాసులను వాతావరణ శాఖ తాజా హెచ్చరిక మరింత కలవరపాటుకు గురిచేస్తోంది. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కేరళలో కురిసే అవకాశముందని వాతావరణ శాఖ ప్రకటించింది. వర్షాలు నిరంతరంగా కురుస్తుండటంతో సహాయక చర్యలకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతోంది. నదులు, వాగులువంకలు పొంగిపొర్లుతుండటంతో వరద ఉధృతి మరింత పెరిగింది. కొచ్చి విమానాశ్రయంలో వరద నీరు భారీగా చేరుకుంటుండటంతో మరికొన్ని రోజుల పాటు విమాన రాకపోకలను పూర్తిగా నిలిచిపోనున్నట్లు తెలిసింది. తిరువనంతపురానికి అదనంగా మరో 12 ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలు చేరుకున్నాయి. ఇప్పటికే 18బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఎర్నాకులం జిల్లాలో వరద ధాటికి ఇళ్లన్నీ మునిగిపోవడంతో సహాయక బృందాలు అక్కడి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నాయి.

పత్తనంతిట్ట జిల్లా ప్రజలు వరదల వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఇప్పటివరకూ వరదల వల్ల 12మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఇప్పటివరకూ వరదల వల్ల మరణించిన వారి సంఖ్య 79కి చేరింది. పలక్కడ్ జిల్లాలో గురువారం కొండచరియలు విరిగిపడటంతో ఐదుగురు మరణించారు. పెరియార్, చలక్కుడి నదుల నీటిమట్టం మరింత పెరిగింది. సమీప గ్రామ ప్రజలు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సిందిగా సీఎం పినరయి విజయన్ ట్వీట్ చేశారు. చలక్కుడి పట్టణంలోకి వరద నీరు భారీగా చేరుకోవడంతో జన జీవనం పూర్తిగా స్థంభించింది. అపార్ట్‌మెంట్లు, భవనాల్లోకి నీరు చేరుతుండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

## బాండ్ల విక్రయంతో నష్టమే తప్ప లాభం లేదు : ఐవైఆర్

అమరావతి: రాజధాని బాండ్ల విక్రయంతో ప్రజలకు నష్టమే తప్ప లాభం లేదని ఏపీ మాజీ సీఎస్ ఐవైఆర్ కృష్ణా రావు పేర్కొన్నారు. విలేకరులతో మాట్లాడుతూ..బ్యాంకు వడ్డీ కంటే అధికంగా చెల్లిస్తామని విక్రయాలు చేపడుతున్నారని...దీని వల్ల ప్రజలపై భారీగా భారం పడే అవకాశముందన్నారు. షేర్ మార్కెట్‌లో ఓవర్ సబ్‌స్క్రైబ్ మంచిదే కానీ బాండ్ల విక్రయంలో మంచిది కాదన్నారు.

రూ.60 వేల కోట్లతో ఎలక్షన్ ఇయర్లో టెండర్లు పిలవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారీగా భారం పడుతుందన్నారు. బాండ్ల ద్వారా వచ్చేదంతా అప్పే అవుతుందని, మళ్లీ రీయింబర్స్‌మెంట్ చేయాల్సి ఉంటుందన్నారు. ప్రజలపై భవిష్యత్‌లో పెద్దభారం పడుతుందని అంచనా వేశారు.

ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చి, అధిక వడ్డీ చెల్లించినపుడు స్పందన బాగా ఉంటుంది.. ప్రస్తుతం రాష్ట్ర స్థూల వార్షిక ఆదాయం 29 శాతం ఉంది..బాండ్ల ద్వారా వచ్చే రూ.60 వేల కోట్ల అప్పుతో ఆదాయంలో అప్పు శాతం 29 నుంచి 35 శాతానికి పెరుగుతుందని వెల్లడించారు.

## కవి సమయం

### 'మహిమలు'

చతుర్ధశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కొరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్
సెల్ నెం: 90636 22665

## పంచాంగం

మాసం : శ్రావణ ; తిథి : సప్తమి రా.5.12; స్వాతి రా.9.19; తె.వ.3.00ల 4.38.

**శుక్రవారం 17-08-2018**

**మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

**వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**మిధునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

**సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

**తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

**వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతత్రా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

**మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

## దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

### సంకీర్తన

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంఠమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయం భూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.

**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధి పతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణ దేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రిత మవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి



చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

### ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం

## అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాలు విడుదల

విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఎపి.ఓపెన్ స్కూల్) గుంటూరు, జూలై 2018 అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాలు శుక్రవారం రాష్ట్రమంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు విడుదల చేశారు. విశాఖపట్నం జిల్లా నుండి పదవ తరగతికి సంబంధించి 1094 మంది పరీక్షకు హాజరు కాగా 578 మంది ఉత్తీర్ణత అయ్యారు. ఇంటర్మీడియట్‌కి సంబంధించి 733 మంది పరీక్షకు హాజరు కాగా 420మంది ఉత్తీర్ణత అయ్యారు. రీ కౌంటింగ్ కావలసిన అభ్యర్థులు పదవతరగతికి రూ.100/-లు ప్రతి సబ్జెక్టుకు అలాగే ఇంటర్మీడియట్‌కి రూ.200లు, ప్రతి సబ్జెక్టుకు మరియు రీ వెరిఫికేషన్‌కు కావలసిన అభ్యర్థులు పదవ తరగతికి, ఇంట ర్మీడియట్‌కి రూ.1000లు, ప్రతి సబ్జెక్టుకు అన్ని మీ సేవా మరియు ఎపి ఆన్‌లైన్ సెంట్రల్ ద్వారా ఈనెల 20 నుండి29 వరకు చెల్లించవచ్చునని జిల్లా విద్యాశాఖాధికారి బి.లింగేశ్వరరెడ్డి తెలియ జేశారు. మరిన్ని వివరాలకు జిల్లా కోఆర్డినేటర్ (80080403662)ని సంప్రదించవలెను.

## రక్త దాతలను అభినందించిన కోరిబిల్లి పరి



అనకాపల్లి : స్థానిక ఉమ్మలాడ గ్రామంలో జరిగిన రక్తదాన శిబిరంలో రక్త దాతలను సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి అభినందించారు.రక్త దాన శిబిరం వద్దకు విచ్చేసి నిర్వాహకులను, స్థానిక యువకులను కలిసారు. రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందన్నారు. ఎప్పుడు చేసినా తన వంతు సహకారం ఉంటుందన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు ఆయనకు మెమెంటోను ఇచ్చి సత్కరించారు.

## చంద్రన్న పెళ్ళి కానుక పంపిణీ



భీమునిపట్నం : భీమిలి జోన్ 14వవార్డు డెక్కతిపాలెంలో వివాహం చేసుకుంటున్న అక్రమాని రాజేశ్వరి, బోర శ్రీను లకు, అలాగే 18వ వార్డు లో వివాహం చేసుకుంటున్న ముడసల లక్ష్మి, నడిగట్ల శ్రీనివాస్ కు చంద్రన్న పెళ్ళికానుక నిమిత్తం ఒకొక్క జంటకు ముప్పయి ఐదు వేలు చొప్పున భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షులు గంటా నూకరాజు, పెళ్ళి మిత్ర యల్మాజి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా గంటానూకరాజు మాట్లాడుతూ ఇలాంటి సంక్షేమ పథకాలు టీడీపీ ప్రభుత్వం అమలు చేయడం వలన పేదలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, నాయకులు పెంటపల్లి యోగీశ్వర్రావు, మారోజు సంజీవ్ కుమార్, గిడుతూరి శ్రీనివాసరావు,వియ్యపు పోతురాజు, కోంద్రు రమణమ్మ,చోడిపిల్లి సాయి తదితరులు పాల్గొన్నారు అదే విదం గా తగరపువలస జోన్ 28వ వార్డులో వివాహం చేసుకున్న గరే దీప్తి, పొట్నూరు వినోద్ శంకర్ లకు చంద్రన్న పెళ్ళి కానుక రూ.30,000వేలు బాండ్ తగరపువలస పట్టణ టీడీపీ అధ్య క్షులు కొప్పల రమేష్ అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం ఈవిధంగా ఇవ్వలేదని అన్నారు. టిడిపి ప్రభుత్వం పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు రవ్వవెంకటరావు, టీడీపీ నాయకులు తమ్మిన సూరిబాబు,చిలకా నర్సింగరావు, కొప్పలకృష్ణ, మాదాబత్తుల త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పాసులు పంపిణీ



భీమునిపట్నం : స్థానిక మోడల్ స్కూల్ లో ఎన్ ప్రసాదరాజు దనసహాయం తో విద్యార్థిని విద్యార్థులకు 100 ప్రి బస్సు పాసలు పంపిణి చేశారు ఈకార్యక్రమంలో తెలుగుదేశము పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు గిడుతూరి. శ్రీనివాసరావు అప్పికొండ.అప్పల నాయుడు, బుత్తల అప్పారావు, అప్పికొండ. నూకరాజు స్కూలు హ ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వాజ్‌పేయ్ మృతి పట్ల

## టిఎస్సార్ సంతాపం

విశాఖపట్నం: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి సంతాపాన్ని తెలిపారు. దేశం గొప్ప రాజనీతుజ్ఞుడ్ని కోల్పోయిందని అన్నారు. మంచి వాక్ చాతుర్యంతో, విలువలతో కూడిన రాజకీయాలు నెరిపిన మహ నీయులు వాజ్‌పేయ్ అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశీలి అయిన వాజ్‌పేయ్ మృతి దేశానికి తీరని లోటు అని పేర్కొన్నారు. వాజ్‌పేయ్ కుటుంబ సభ్యులకు టిఎస్సార్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

### బంగారయ్య పేటలో జనసేన కార్యాలయం ప్రారంభం

అనకాపల్లి : కశింకోట మండలంలో బంగారయ్య పేట గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని జనసేన పార్టీ కార్యాలయాలన్ని జనసేన నాయకులు కొణతాల సీతారామ్ ప్రారంభించారు. ముందుగా కార్యాలయంవద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించి పతాకాన్నిఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని 2019లో అధినేత పవన్‌కళ్యాణ్‌ను సిఎంను చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏ సునీల్‌కుమార్, పి నర్శింగరావు ,ఐ నాయుడు , ఎమ్ మహేష్ , పి కృష్ణ , కె నూకునాయుడు , సిహెచ్ కార్తీక్ ,కె గోవింద్, జి కుమార్,ఎమ్ బద్రి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో సమస్యలు ఉండవు

### జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉండవని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధు లతో తరచూ సమావేశం అవుతూ స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తే ఎటువంటి సమస్యలు లేని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చని ఆయన అన్నారు. మాకవరపాలెం మండ లం జి.వెంకటాపురం గ్రామంలో గురు వారం జరిగిన గ్రామదర్శిని కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామస్తులతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుంటూ వాటి తక్షణ పరిష్కా రానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 800 కి.మీ.మేర సిసిరోడ్లు వేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు.

గ్రామంలోనున్న మండల పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. పాఠశాల సమస్యలపై ఆరా తీశారు. అక్టోబరు 2 కల్లా చెత్తనుండి సంపద ఉత్పత్తి కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వేశ్వరరావు, శ్రీనివాసకుమార్, ఉదయశ్రీ, వి.వి.రమణ, సత్య వతి తదితరులతో పాటు అన్ని శాఖల అధికారులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఈనెల 23న

## జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్ విశాఖ పర్యటన



విశాఖపట్నం: రాష్ట్ర పర్యటనలో భాగంగా, జాతీయ బీసీ సంఘం అధ్యక్షుడు డేరంగుల ఉదయకిరణ్ ఈనెల 23న విశాఖపట్నం పర్యటించనున్నట్లు ఏపీ బీసీ సంఘం రాష్ట్ర లీగల్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కదిరి రాము తెలిపారు. విశాఖపట్నంలోని స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో గురువారం మాట్లాడుతూ పర్యటనలో భాగంగా 23న ఉదయం విశాఖలో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం సాయంత్రం విజయనగరంలో జరిగే సమావేశంలో పాల్గొంటారన్నారు. 24న శ్రీకాకుళంలో జరిగే సమావేశంలో పాల్గొని, అదేరోజు విజయవాడ బయలుదేరుతారన్నారు. బీసీల రాజ్యాంగం హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక వర్గాల సమస్యల పరిష్కారం కోసం బీసీలంతా చైతన్యవంతులై ముందుడగు వేసి రాజ్యాధికార దిశగా సాగాలని, లేనిపక్షాన శాశ్వత బానిసత్వమే మిగులుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ మల్లువలస జగదీశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు కొట్యాడ జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

### జగన్ పాదయాత్రకు వస్తున్న అశేష జనవాహినిని చూసి ఓర్వలేక

# భారతమ్మపై కేసులు బనాయిస్తున్నారు

### జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము



సబ్బవరం: 2011 సంవత్సరంలో జగన్ మోహన్‌రెడ్డిపై కాంగ్రెస్‌తో లాలూచీ పడి అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేశారని ఆర్ఆర్ కాంప్లెక్స్‌లో గురువారం కొటాన రాము విలేకర్లతో మాట్లాడారు. 7సంవత్సరాల తరువాత ఈడి ద్వారా భారతమ్మ పై కేసు బనాయించడం విడ్డూరంగా వుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి లక్ష కోట్లు తిన్నాడని, 2014 ఎన్నికలలో ప్రచారం చేసుకుని రాజకీంగా లబ్ధి పొందారన్నారు. ఎల్లో మీడియా, ఎల్లో పత్రికలు ఇష్టం వచ్చినట్లు పిచ్చి రాతలు రాస్తున్నాయని ఆయన ఆరోపించారు. జగన్ పాదయాత్రకు వస్తున్న జనాన్ని చూసి టీడీపీ వారికి గుండెల్లో రైలు పరుగెడుతున్నాయన్నారు. 2019 ఎన్నికల్లో వైసీపీ పార్టీ విజయఢంకా మోగిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. రాజన్న రాజ్యం వస్తుందన్నారు. టీడీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకు పోయిందన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన చంద్రబాబు సీబీఐ ఎంక్వైయిరీకి సిద్ధంగా లేరన్నారు. భూములు ఆక్రమణ, ఇసుక మాఫియా వంటివి అనేక ఆరోపణలు ఎదుర్కొం టున్నది చంద్రబాబు ప్రభుత్వమన్నారు. నేడు మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు జరుగు తున్నా ప్రభుత్వం ఏమి చేయడం లేదని ఆరోపిం చారు. డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగమని ప్రజలకు హామీలిచ్చి ఏది సాధించ లేకపోయిందని అన్నారు. అలాగే శుష్క వాగ్దా నాలతో ప్రభుత్వం ప్రజలను నమ్మించి పరిపాలన సాగిస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వనం అచ్చం నాయుడు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు తుంపాల అప్పారావు, కొటాన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురష్కారం ....



కంచరపాలెం : రెవెన్యూ శాఖలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రతిభ కనబరిచిన చైతన్యకు విధుల్లో అంకితభావం కనబరిచినందుకు ప్రతిభ పురస్కారం లభించింది.

ఈ మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పలువురికి ప్రతిభ పురస్కారాలు ప్రశంసా పత్రాలు హోమ్ మంత్రి చిన రాజప్ప మరియు జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా ప్రశంశాపత్రాలను అందు కున్నారు.

# సీనియర్ టీడీపీ నాయకులు పుట్టినరోజు వేడుకలు



భీమునిపట్నం : రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారి విడిది కార్యాలయములో గంటా ప్రతినిది చిక్కాల. విజయబాబు డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు సమక్షములో సీనియర్ నాయకులు అప్పికొండ అప్పలనాయుడు, గండిబోయిన పొలిరాజు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువలు కప్పి అభినందించారు తెలుగుదేశం పార్టీ లో అనేక కార్యక్రముల్లో పాల్గొని పార్టీ కి చేసిన సేవలను గుర్తుచేస్తూ అభినందించరి ఈ కార్యక్రమములో కొప్పల.రమేష్, డి.ఏ.ఎన్.రాజు,గొలాగాని. నరేంద్ర కుమార్, మారోజు సంజీవ్ కనకల. అప్పలనాయుడు, గిడుతూరి. శ్రీనివాసరావు ఊల్ల. దుర్గా రావు, కొక్కిరి అప్పన్న, దాసరి వెంకటేష్ కొప్పల .కృష్ణ రాజగిరి రమణ గూడుపు రాజు, జలాడుగుల మురళి అప్పికొండ రాజు ,కాగుపాటి.శంకర్, బుత్తల.అప్పారావు నాయకులు పాల్గొన్నారు.

# 10లో పదికి పది వస్తే పదివేలు



అనకాపల్లి : పదిలో పదికి పది పాయింట్లు వస్తే పదివేలు ఇస్తామని కొండుపాలెం ఎంపీటిసీ శెట్టి వెంకట రమణ అన్నారు. మండలంలో కొండుపాలెం గ్రామంలో జెడ్పీ హైస్కూల్, ఎంపీ యుపి స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శెట్టి వెంకట రమణ ముఖ్య అతిధిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు నాలుగు వందలు మందికి బహుమతులు తన సొంత నిధులతో అందజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శెట్టి పైడినాయుడు, శెట్టి కోటేశ్వరి, బొండా అప్పలరాజు , సాలాపు శివ, కనకరాజు, అంగన్వాడీ టీచర్ దేవి, ఉపాధ్యాయులు కె. విజయ లక్ష్మి, పైడిరాజు, జి సుధ, ఎస్ విజయలక్ష్మి ,ఏ జగధీశ్వరి ,ఎమ్ హరిత కుమారి ,విదార్థులు తదితరులు పాల్గొన్నారు.

### చిప్పాడలో

# దివిటీ లోగో ఆవిష్కరణ



భీమునిపట్నం: తగరపువలస స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా మండలం లోని చిప్పాడ గ్రామంలో యువకులు స్వాతంత్ర్య పోరాట ఉద్యమ ఘట్టానికి సంభందించిన దివిటీ లోగో ఆవిష్కరించారు. 1920లో మహాత్మాగాంధీ పిలుపు మేరకు సహాయనిరాకరణోద్యమం దేశమంతా ఉద్యమాలు సెగ రగలు తున్న సమయంలో ఢిల్లీ పిలుపు అందుకున్న చిప్పాడ 14 గ్రామ ప్రజలు ఉద్యమబాట పట్టాయని యువకులు చెప్పారు. ఈ నేపథ్యంలో బ్రిటిష్ వారిని ముచ్చెమటలు పట్టించారు.ఈవిధంగా చిప్పాడ ప్రజలపై ఆగ్రహావేశాలు పెంచుకున్న బ్రిటిష్ ప్రభుత్వం వీరిని అరెస్టు చేయాలని ఉద్దేశ్యం తో ప్రతి రెండేళ్ళకు ఒకసారి జరుపుకుంటున్న సుత్తెమ్మ తల్లి జాతర అనుపు సంబరాలు జరుపుకున్న ఆనందం లో ప్రజలు ఉండగా అదను చూసుకొని కాపు కాచి దొరికిన వారిని విశాఖ జైలు కి తీసుకుని పొయేవారని అన్నారు.తరువాత బ్రిటిష్ వారి అనారోగ్యం బారిన పడం వలన జాతర పాడుచేయడమేనని గ్రహించి ప్రజలను విడుదల చేశారని చెప్పారు. ఆతర్వాత అమ్మవారి జాతర బుధవారం జరగడం అవుతుందని అన్నారు.అంతేకాదు గ్రామంలో ఎలాంటి ఉద్యమం జరిగిన14గ్రామాలు సైతం పోరాటం చేస్తాయని యువకులు చెప్పారు.

### బస్సు షెల్టర్‌ను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు

అనకాపల్లి : కశింకోట మండలంలో తాళ్లపాలెం పంచాయితీ వద్ద ఎంపి నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్‌ను ఎంపి అవంతి శ్రీను వాసరావు , ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనువాసరావు తో కలిపి ప్రారంభించారు. అనంతరం బస్సు షెల్టర్ వద్ద ఎంపి , ఎమ్మెల్యేలు మొక్కలు నాటి మొక్కలను పంపిణీ చేసారు.

WANTED
• PERSONAL ASSISTANT
• CASHIER
• PHOTO GRAPHER CUM DESIGNER
• OFFICE ASSISTANT
• MARKETING EXECUTIVES
93942 93547

EDUCATION
PASS IN SHORT PERIOD
(for Discontinued A.U)
B.A / B.Com / B.Sc / M.A / M.Com / M.Sc / Diploma / B.Tech / 10th / Inter One Sitting
9848721118, 9848731118

# కమ్యూనికేషన్‌స్కిల్‌కు ఇది 'ఫస్ట్ స్టెప్'



కాకినాడ : కమ్యూనికేషన్‌స్కిల్స్‌ను ఆధునిక పద్ధతులలో అభ్యసించేందుకు ఫస్ట్ స్టెప్ ఇంగ్లీషు కమ్యూనికేషన్ మరియు లాంగ్వేజ్ సంస్థ రూపొందించిన సిలబస్ ప్రశంసనీయ మైనదని ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డిపేర్కొన్నారు. కాకినాడ బోట్ క్లబ్ ఎదురుగా ఉన్న స్టేట్‌బ్యాంకు కాలనీలో ఫస్ట్ స్టెప్ ఇంగ్లీషు పేరిట ప్రారంభించిన కమ్యూనికేషన్ సెంటర్‌లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విదేశాలకు వెళ్ళే విద్యార్ధులు, ఉద్యోగార్ధులు, విదేశాలలోపనికి వచ్చే విధంగా ఆంగ్లభాషను భోధించడం ఇక్కడ ప్రత్యేక అంశమన్నారు. సంస్థ వ్యవస్థాపకులు కె.వివిఎస్ మూర్తి, డైరెక్టర్ రాజేశ్వరి తదితరులు మాట్లాడుతూ లండన్‌లో కేంబ్రిడ్జ్ యూనివర్శిటీకి అధీకృత సంస్థలుగా ఫస్ట్ స్టెప్ ఇంగ్లీషు సంస్థ గుర్తించబడిందన్నారు. అంతర్జాతీయ నాణ్యతతో ఉన్న ఆంగ్ల విద్యను నేర్పడమేకాక లండన్ విశ్వ విద్యాలయం నుంచి వ్యాపార, వాణిజ్య రంగాలలో విద్యార్ధులకు కమ్యూనికేషన్ విభాగంలో శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇస్తామన్నారు.




# రత్నబాబుకుఉత్తమసేవాపురస్కారం



కాకినాడ : తూర్పుగోదావరిజిల్లా అగ్నిమాపక అధికారి కె.రత్నబాబుకు ఉత్తమ సేవాపురస్కారం లభించింది. 72వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సమాచార శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు చేతుల మీదగా చిక్కాల రత్నబాబు పురస్కారం అందుకున్నారు. జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటినుండి అగ్ని ప్రమాదాలు నివారణ, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టి అగ్నిమాపక శాఖను ప్రజలకు చేరువ చేశారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ, జాయింట్ కలెక్టర్ డాక్టర్. ఏ.మల్లికార్జున సమక్షంలో ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. అవార్డు గ్రహీత జిల్లాఅగ్నిమాపక అధికారిరత్నబాబు ను పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

- బిడ్డ పుట్టిన దగ్గర నుండి మృదుసలి వరకూ అన్ని ప్రభుత్వమే
- సూక్ష్మ వివరణ అవగాహన కల్పించిన ప్రత్యేకాధికారి బివి.రమణ



నర్సీపట్నం : గ్రామంలో నిర్మాణంలో ఉన్న సంపద తయారీ కేంద్రం, శ్మశానం అన్ని కాలిబాటన నడిచి అధికారులకు చెమటలు పట్టించారు మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బివి.రమణ. గురువారం గబ్బాడ గ్రామంలో జరిగిన గ్రామదర్శినిలో మహిళ గర్భందాల్చిన నాటి నుండి సదరు బిడ్డ ఉద్యోగిగా ఎదిగే వరకూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలు, సౌఖర్యాలు గొలుసు కట్టుగా వివరింపజేశారు. ఐసిడిఎస్, ఆరోగ్య సిబ్బంది, ప్రైమరీ స్కూల్, హైస్కూల్, హాస్టల్, ఐకెపి, రుణాలు, శిక్షణా సంస్థలు ఇలా వరుసగా వివరించేసరిగా ఉద్యోగుల్లో కదిలిక మొదలైంది. అనంతరం గ్రామంలోని చెత్తతో సంపద తయారీ కేంద్రం, శ్మశానవాటిక, సబ్‌స్టేషన్‌ని కూడా కాలినడకన వెళ్లి పరిశీలించడంతో అందరికి చెమటలు పట్టాయి. కొంత మంది అధికారులు జరుపుకున్నారు. మరికొంత మంది హాజరు కాలేదు. హాజరైన వారు ఇలా అయితే ఇలా.? వారి పట్ల ఎందుకంత ఉదాసీనత అని రుషరుషలాడుతున్నారు. కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ ప్రసంగించారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఈర్లె రాజేశ్వరి, రాజుబాబు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, కొంత మంది మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. మరుగుదొడ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్న డబ్బులివ్వకపోవడంపై ఆయన ఆగ్రహించారు.



## విశ్రాంతి నావికా దళ ఉద్యోగికి సత్కారం

పెద్దాపురం : పెద్దాపురం పట్టణానికి చెందిన ఎం. లక్ష్మీనారాయణకు స్థానిక ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈయన నావికాదళ సబ్‌మెరైన్‌లో పని చేసి పదవీ విరమణ చేసి 15 సంవత్సరాలు అయిన సందర్భంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విశ్వనాధం, హెచ్ఎం. ఖమర్ జహా, పెద్దాపురం ఫేస్ బుక్ సభ్యులు పాల్గొన్నారు.

## సారా కేసులో ముగ్గురు అరెస్టు

పెద్దాపురం : పెద్దాపురం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోగల గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో జరిగిన దాడుల్లో 15 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్లు సిఐ నాగభూషణం తెలిపారు. వీరిని పెద్దాపురం మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఎస్ఐ సుబ్రమణ్యం, గురవయ్యలు పాల్గొన్నారు.

## స్థల పరిశీలన చేసిన మంత్రి మల్లాడి

యానాం : గిరియంపేట ముఖ ద్వారంలో నూతనంగా నిర్మించనున్న జాతీయ ఇంజనీరింగ్ కళాశాల స్థల పరిశీలనను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పరిశీలన చేశారు. గురువారం ఉదయం వివిధ అదికారుల బృందంతో ఆ ప్రాంతాన్ని సందర్శించి కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న స్థల పరిశీలన, కళాశాల నిర్మాణానికి తీసుకోవలసిన ప్లాన్‌పై అధికారులతో చర్చించారు. ఆ స్థలంలో ఉన్న గృహాలను మరోచోటికి తరలించేలా గృహ యజమానులతో మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతులివ్వడంతో కళాశాల నిర్మాణానికి కసరత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ ఇఇ రాంరాజ్, ఏఈ కాళ్ల నాగరాజు, ప్రభుత్వ సర్వేయర్ కోరుకొండ కిషోర్, ఆ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు అనంతరం సావిత్రినగర్‌లోని ఇటీవల సంప్‌లో పడి మృతిచెందిన బాలుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## సమానత్వం పెంచేదే స్వేచ్ఛ

### దివ్యాంగులకు ప్రోత్సాహం అవసరం

### లైట్ ఆఫ్‌లవ్ చిల్డ్రన్స్‌హోంలో సోనిఉడ్



కాకినాడ : సమానత్వాన్ని సమాజంలో పెంపొందించేదే నిజమైన స్వేచ్ఛ అని లైట్‌ఆఫ్ లవ్ చిల్డ్రన్స్ డైరెక్టర్ నూతలపాటి సోనిఉడ్ పేర్కొన్నారు. దివ్యాంగులను అన్ని రంగాలలోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో భాగంగా తునిలో లైట్ ఆఫ్ లవ్ హోం ఆవరణలో ఆయన జాతీయపతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతి కోసం శ్రమించిన స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దేశనాయకుల వేషధారణతో విద్యార్ధులు వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం విద్యార్ధులకు మిఠాయి పంచి ,బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో డా.నూతలపాటి సౌమ్య అధిక సంఖ్యలో విద్యార్డులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానన్నట్టు మోసం

ఎలక్ట్రానిక్ మీడియా విలేకరినంటూ వసూళ్లు ...

కంచరపాలెం పోలీసుల అదుపులో నకిలీ విలేకరి ...



కంచరపాలెం : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఓవ్యక్తి మీడియా పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .

ఈమేరకు కంచరపాలెం ఎస్.ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. హైదరాబాద్ కు చెందిన మునుగంటి సాయి కల్యాణ్ ( 33 ) నగరంలో ఓ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తునట్లు నమ్మబలికి కైలాసపురం, తాటిచెట్లపాలెం , కంచరపాలెం తదితర ప్రాంతాలకు చెందిన పలువురు యువతుల వద్ద నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఒక్కొక్కరి వద్ద నుండి రూ.10 వేల నుంచి 30 వేల వరకు వసూలు చేసాడు. అతడి తీరుపై అనుమానం కలగడంతో నకిలీ విలేకరిగా గుర్తించిన బాదితులు కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు. దింతో అతడిపై నిఘా పెట్టిన పోలీసులు కంచరపాలెం లో సంచరిస్తున్న సాయి కల్యాణ్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు . ఇంకా ఎవరైన బాదితులు ఉంటే పోలీసు లకు తెలియజేయాలని శ్రీనివాసరావు తెలిపారు.

## ఇద్దరు కార్యదర్శులకు అవార్డులు

కొయ్యూరు : ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, ఎంపిడిఒ రహమాన్, ఈఒపిఆర్‌డి వరలక్ష్మి అవార్డులను అందజేశారు. మరుగుదొడ్ల నిర్మాణం నూరుశాతం పూర్తి చేసినందుకు రావణాపల్లి కార్యదర్శి హేమలత, అధిక శాతం ఇంటి పన్నులు వసూలు చేసినందుకు కంఠారం కార్యదర్శి శారదాదేవిలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కార్యదర్శులతో పాటు ఉపాధి హామీ పథకం ఏపిఒ కొండబాబు విశేష సేవలందిస్తున్నారని తెలిపారు.

# మొక్కలు నాటిన మంత్రి మల్లాడి



యానాం : మహమ్మద్ ఆలీ డ్రైవింగ్ స్కూల్, శ్రీ వేంకటేశ్వర ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మొక్కలు నాటారు. గురువారం ఉదయం యానాం - దాక్షారామం రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతీ మొక్క వృక్షమయ్యేలా కాపాడ వలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్మికులు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం శుభపరిణామమన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పాటు నివ్వాలని వృక్షాల వలనే మనిషి మనుగడకు ప్రాణవాయువు లభిస్తుందని ప్రతీ ఒక్కరూ గుర్తెరగాలన్నారు. పచ్చదనం నిండేలా రోడ్డు కిరువైపులా మొక్కలు పెంచాలన్నారు. వ్యవసాయ శాఖ, అటవీ శాఖ వివిధ బ్యాంకుల సహకారంతో యానాంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ మొహిద్దీన్, మునిసిపల్ మాజీ చైర్మన్ గిట్ల చంద్రరావు, చింతా వెంకటేశ్వర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ ప్రాంతాలలో లయన్స్ సేవలు




యానాం : వివిధ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం ఉదయం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లింగమల్లు కృష్ణ మూర్తి, పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, రీజనల్ చైర్‌పర్సన్ పెదిరెడ్డి ఉమామహేశ్వరరావుల సౌజన్యంతో లయన్స్ క్లబ్ సభ్యులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రవి జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విద్యార్థులైన మెరిట్ విద్యార్థులకు బహుమతులు, విద్యార్థులందరికీ స్టడీ మెటిరీయల్ పంపిణీ చేశారు. కేన్సర్ నిరోధక సూచనల కరపత్రాలను విద్యార్థులు ఇంటింటా పంపిణీ చేశారు. సుంకరపాలెం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. యానాంలో వివిధ ప్రాంతాలలో 200 మొక్కలను నాటారు. ఎస్‌టిపిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుగర్ వ్యాధిగ్రస్తులకు లక్ష్మీ పోలి క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని సలాది గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఓల్డేజ్ హెూం, చిన్నారుల ఆనంద నిలయంలో వృద్ధులకు, చిన్నారులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమా టెక్నికల్ ఎడ్యుకేషనల్ సంస్థలో మానసిక వికలాంగ పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. సూర్యా పోలీ క్లినిక్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మిడి శ్రీ వీర నాగ ప్రసాద్, కార్యదర్శి రమణ శర్మ, కోశాధికారి వంకాయల నరేంద్ర, సభ్యులు ముమ్మిడి సత్యానందం, కంచర్ల లక్ష్మీనారాయణ, కాపగంటి ఉమాశంకర్, మాదేటి సత్య భాస్కర్, నున్న రామకృష్ణారావు, చిక్కాల నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.




### గౌతులచ్చన్నసెంటర్‌లో

## ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకులు



పరవాడ: పరవాడమండలములో గౌతు లచ్చన్ననగర్ జంక్షన్ లో గురువారము నూటతొమ్మిదివ జయంతి వేడుకులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానిక ిముఖ్య అతిథిలుగా గొర్లివానిపాలెం మాజీసర్పంచ్ గొర్లికనకారావు మరియు బొద్దపువానిపాలెం మాజిఉప సర్పంచ్ బుగిడిరామగోవింధరావు హజరైవాళు ృచేతులుమీదగా గౌతు లచ్చన్న విగ్రహనికి పూలమాలలువేసి నివాళులు అర్పిం చారు. అనంతరముఅతిథిలు మాట్లడుతూ నిత్యం ప్రజాశ్రేయస్సుకొసము పోరాడే గోప్ప వ్యక్తిగౌతులచ్చన్న అని,దేశస్వాతంత్ర్య కోసము పోరాడిబిసి సంక్షేమానికిపెద్దపీట వేసిననాయకుడు గౌతులచ్చన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షులు జి.యస్ .నాయుడు,గోర్లి చిన్నంనాయుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనికేషన్‌స్కిల్‌కు ఇది 'ఫస్ట్ స్టెప్'



కాకినాడ : కమ్యూనికేషన్‌స్కిల్స్‌ను ఆధునిక పద్ధతులలో అభ్యసించేందుకు ఫస్ట్ స్టెప్ ఇంగ్లీషు కమ్యూనికేషన్ మరియు లాంగ్వేజ్ సంస్థ రూపొందించిన సిలబస్ ప్రశంసనీయ మైనదని ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి పేర్కొన్నారు. కాకినాడ బోట్ క్లబ్ ఎదురుగా ఉన్న స్టేట్‌బ్యాంకు కాలనీలో ఫస్ట్ స్టెప్ ఇంగ్లీషు పేరిట ప్రారంభించిన కమ్యూనికేషన్ సెంటర్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విదేశాలకు వెళ్ళే విద్యార్థులు, ఉద్యోగార్థులు, విదేశాలలోపనికి వచ్చే విధంగా ఆంగ్లభాషను భోధించడం ఇక్కడ ప్రత్యేక అంశమన్నారు. సంస్థ వ్యవస్థాపకులు కె.వివిఎస్ మూర్తి, డైరెక్టర్ రాజేశ్వరి తదితరులు మాట్లాడుతూ లండన్‌లో కేంబ్రిడ్జ్ యూనివర్శిటీకి అధీకృత సంస్థలుగా ఫస్ట్ స్టెప్ ఇంగ్లీషు సంస్థ గుర్తించబడిందన్నారు. అంతర్జాతీయ నాణ్యతతో ఉన్న ఆంగ్ల విద్యను నేర్పడమేకాక లండన్ విశ్వ విద్యాలయం నుంచి వ్యాపార, వాణిజ్య రంగాలలో విద్యార్థులకు కమ్యూనికేషన్ విభాగంలో శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇస్తామన్నారు.




# రత్నబాబుకు ఉత్తమ సేవాపురస్కారం



కాకినాడ : తూర్పుగోదావరిజిల్లా అగ్నిమాపక అధికారి కె.రత్నబాబుకు ఉత్తమ సేవాపురస్కారం లభించింది. 72వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సమాచార శాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు చేతుల మీదగా చిక్కాల రత్నబాబు పురస్కారం అందుకున్నారు. జిల్లాలో బాధ్యతలు స్వీకరించిన నాటినుండి అగ్ని ప్రమాదాలు నివారణ, ప్రకృతి వైపరీత్యాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టి అగ్నిమాపక శాఖను ప్రజలకు చేరువ చేశారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ, జాయింట్ కలెక్టర్ డాక్టర్. ఏ.మల్లికార్జున సమక్షంలో ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. అవార్డు గ్రహీత జిల్లాఅగ్నిమాపక అధికారిరత్నబాబు ను పలువురు అధికారులు, సిబ్బంది అభినందించారు.

## ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

- బిడ్డ పుట్టిన దగ్గర నుండి మృదుసలి వరకూ అన్ని ప్రభుత్వమే
- సూక్ష్మ వివరణ అవగాహన కల్పించిన ప్రత్యేకాధికారి బివి.రమణ



నర్సీపట్నం : గ్రామంలో నిర్మాణంలో ఉన్న సంపద తయారీ కేంద్రం, శ్మశానం అన్ని కాలిబాటన నడిచి అధికారులకు చెమటలు పట్టించారు మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి బివి.రమణ. గురువారం గబ్బాడ గ్రామంలో జరిగిన గ్రామదర్శినిలో మహిళ గర్భందాల్చిన నాటి నుండి సదరు బిడ్డ ఉద్యోగిగా ఎదిగే వరకూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలు, సౌఖర్యాలు గొలుసు కట్టుగా వివరింపజేశారు. ఐసిడిఎస్, ఆరోగ్య సిబ్బంది, ప్రైమరీ స్కూల్, హైస్కూల్, హాస్టల్, ఐకెపి, రుణాలు, శిక్షణా సంస్థలు ఇలా వరుసగా వివరించేసరిగా ఉద్యోగుల్లో కదిలిక మొదలైంది. అనంతరం గ్రామంలోని చెత్తతో సంపద తయారీ కేంద్రం, శ్మశానవాటిక, సబ్‌స్టేషన్‌ని కూడా కాలినడకన వెళ్లి పరిశీలించడంతో అందరికి చెమటలు పట్టాయి. కొంత మంది అధికారులు జరుపుకున్నారు. మరికొంత మంది హాజరు కాలేదు. హాజరైన వారు ఇలా అయితే ఇలా.? వారి పట్ల ఎందుకంత ఉదాసీనత అని రుషరుషలాడుతున్నారు. కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ ప్రసంగించారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ ఈర్లె రాజేశ్వరి, రాజుబాబు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, కొంత మంది మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు. మరుగుదొడ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్న డబ్బులివ్వకపోవడంపై ఆయన ఆగ్రహించారు.



## విశ్రాంతి నావికా దళ ఉద్యోగికి సత్కారం

పెద్దాపురం : పెద్దాపురం పట్టణానికి చెందిన ఎం. లక్ష్మీనారాయణకు స్థానిక ఉన్నత పాఠశాలలో ఘనంగా సత్కరించారు. ఈయన నావికాదళ సబ్‌మెరైన్‌లో పని చేసి పదవీ విరమణ చేసి 15 సంవత్సరాలు అయిన సందర్భంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ విశ్వనాథం, హెచ్ఎం. ఖమర్ జహా, పెద్దాపురం ఫేస్ బుక్ సభ్యులు పాల్గొన్నారు.

## సారా కేసులో ముగ్గురు అరెస్టు

పెద్దాపురం : పెద్దాపురం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోగల గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో జరిగిన దాడుల్లో 15 లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసినట్లు సిఐ నాగభూషణం తెలిపారు. వీరిని పెద్దాపురం మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సిఐ తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ కృష్ణ ప్రసాద్, ఎస్ఐ సుబ్రమణ్యం, గురవయ్యలు పాల్గొన్నారు.

## స్థల పరిశీలన చేసిన మంత్రి మల్లాడి

యానాం : గిరియంపేట ముఖ ద్వారంలో నూతనంగా నిర్మించనున్న జాతీయ ఇంజనీరింగ్ కళాశాల స్థల పరిశీలనను పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు పరిశీలన చేశారు. గురువారం ఉదయం వివిధ అధికారుల బృందంతో ఆ ప్రాంతాన్ని సందర్శించి కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న స్థల పరిశీలన, కళాశాల నిర్మాణానికి తీసుకోవలసిన ప్లాన్‌పై అధికారులతో చర్చించారు. ఆ స్థలంలో ఉన్న గృహాలను మరోచోటికి తరలించేలా గృహ యజమానులతో మాట్లాడారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతులివ్వడంతో కళాశాల నిర్మాణానికి కసరత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజా పనుల శాఖ ఇఇ రాంరాజ్, ఏఈ కాళ్ల నాగరాజు, ప్రభుత్వ సర్వేయర్ కోరుకొండ కిషోర్, ఆ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు అనంతరం సావిత్రినగర్‌లోని ఇటీవల సంప్‌లో పడి మృతిచెందిన బాలుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## సమానత్వం పెంచేదే స్వేచ్ఛ

### దివ్యాంగులకు ప్రోత్సాహం అవసరం

### లైట్ ఆఫ్‌లవ్ చిల్డ్రన్స్‌హోంలో సోనిఉడ్



కాకినాడ : సమానత్వాన్ని సమాజంలో పెంపొందించేదే నిజమైన స్వేచ్ఛ అని లైట్‌ఆఫ్ లవ్ చిల్డ్రన్స్ డైరెక్టర్ నూతలపాటి సోనిఉడ్ పేర్కొన్నారు. దివ్యాంగులను అన్ని రంగాలలోనూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలలో భాగంగా తునిలో లైట్ ఆఫ్ లవ్ హోం ఆవరణలో ఆయన జాతీయపతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతి కోసం శ్రమించిన స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దేశనాయకుల వేషధారణతో విద్యార్థులు వేడుకల్లో పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులకు మిఠాయి పంచి ,బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో డా.నూతలపాటి సౌమ్య అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఇప్పిస్తానన్నట్టు మోసం

ఎలక్ట్రానిక్ మీడియా విలేకరినంటూ వసూళ్లు ...

కంచరపాలెం పోలీసుల అదుపులో నకిలీ విలేకరి ...



కంచరపాలెం : నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని ఓవ్యక్తి మీడియా పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది .

ఈమేరకు కంచరపాలెం ఎస్.ఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలు ఇలాఉన్నాయి. హైదరాబాద్ కు చెందిన మునుగంటి సాయి కల్యాణ్ ( 33 ) నగరంలో ఓ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తునట్లు నమ్మబలికి కైలాసపురం, తాటిచెట్లపాలెం , కంచరపాలెం తదితర ప్రాంతాలకు చెందిన పలువురు యువతుల వద్ద నుంచి ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఒక్కొక్కరి వద్ద నుండి రూ.10 వేల నుంచి 30 వేల వరకు వసూలు చేసాడు. అతడి తీరుపై అనుమానం కలగడంతో నకిలీ విలేకరిగా గుర్తించిన బాదితులు కంచరపాలెం పోలీసు లకు పిర్యాదు చేసారు. దింతో అతడిపై నిఘా పెట్టిన పోలీసులు కంచరపాలెం లో సంచరిస్తున్న సాయి కల్యాణ్ ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు . ఇంకా ఎవరైన బాదితులు ఉంటే పోలీసు లకు తెలియజేయాలని శ్రీనివాసరావు తెలిపారు.

## ఇద్దరు కార్యదర్శులకు అవార్డులు

కొయ్యూరు : ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులకు ఎంపిపి గొలిసింగి సత్యనారాయణ, ఎంపిడిఒ రహమాన్, ఈఒపిఆర్‌డి వరలక్ష్మి అవార్డులను అందజేశారు. మరుగుదొడ్ల నిర్మాణం నూరుశాతం పూర్తి చేసినందుకు రావణాపల్లి కార్యదర్శి హేమలత, అధిక శాతం ఇంటి పన్నులు వసూలు చేసినందుకు కంఠారం కార్యదర్శి శారదాదేవిలకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కార్యదర్శులతో పాటు ఉపాధి హామీ పథకం ఏపిఒ కొండబాబు విశేష సేవలందిస్తున్నారని తెలిపారు.

# మొక్కలు నాటిన మంత్రి మల్లాడి



యానాం : మహమ్మద్ ఆలీ డ్రైవింగ్ స్కూల్, శ్రీ వేంకటేశ్వర ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మొక్కలు నాటారు. గురువారం ఉదయం యానాం - దాక్షారామం రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పలు రకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతీ మొక్క వృక్షమయ్యేలా కాపాడ వలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్మికులు పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం శుభపరిణామమన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పాటు నివ్వాలని వృక్షాల వలనే మనిషి మనుగడకు ప్రాణవాయువు లభిస్తుందని ప్రతీ ఒక్కరూ గుర్తెరగాలన్నారు. పచ్చదనం నిండేలా రోడ్డు కిరువైపులా మొక్కలు పెంచాలన్నారు. వ్యవసాయ శాఖ, అటవీ శాఖ వివిధ బ్యాంకుల సహకారంతో యానాంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ గౌస్ మొహిద్దీన్, మునిసిపల్ మాజీ చైర్మన్ గిట్ల చంద్రరావు, చింతా వెంకటేశ్వర్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ ప్రాంతాలలో లయన్స్ సేవలు



యానాం : వివిధ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం ఉదయం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లింగమల్లు కృష్ణ మూర్తి, పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు, రీజనల్ చైర్‌పర్సన్ పెదిరెడ్డి ఉమామహేశ్వరరావుల సౌజన్యంతో లయన్స్ క్లబ్ సభ్యులు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రవి జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విద్యార్ధులైన మెరిట్ విద్యార్ధులకు బహుమతులు, విద్యార్థులందరికీ స్టడీ మెటిరీయల్ పంపిణీ చేశారు. కేన్సర్ నిరోధక సూచనల కరపత్రాలను విద్యార్థులు ఇంటింటా పంపిణీ చేశారు. సుంకరపాలెం ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. యానాంలో వివిధ ప్రాంతాలలో 200 మొక్కలను నాటారు. ఎస్‌టిపిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుగర్ వ్యాధిగ్రస్తులకు లక్ష్మీ పోలి క్లినిక్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని సలాది గుప్త ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఓల్డేజ్ హోం, చిన్నారుల ఆనంద నిలయంలో వృద్ధులకు, చిన్నారులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమా టెక్నికల్ ఎడ్యుకేషనల్ సంస్థలో మానసిక వికలాంగ పిల్లలకు స్కూల్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. సూర్యా పోలీ క్లినిక్‌లో ఉచిత కంటి వైద్య పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముమ్మిడి శ్రీ వీర నాగ ప్రసాద్, కార్యదర్శి రమణ శర్మ, కోశాధికారి వంకాయల నరేంద్ర, సభ్యులు ముమ్మిడి సత్యానందం, కంచర్ల లక్ష్మీనారాయణ, కాపగంటి ఉమాశంకర్, మాదేటి సత్య భాస్కర్, నున్న రామకృష్ణారావు, చిక్కాల నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



### గౌతులచ్చన్న సెంటర్‌లో

## ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకులు



పరవాడ: పరవాడమండలములో గౌతు లచ్చన్ననగర్ జంక్షన్ లో గురువారము నూటతొమ్మిదివ జయంతి వేడుకులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథిలుగా గొర్లివానిపాలెం మాజీసర్పంచ్ గొర్లికనకారావు మరియు బొద్దపువానిపాలెం మాజిఉప సర్పంచ్ బుగిడిరామగోవింధరావు హజరైవాళు చేతులుమీదగా గౌతు లచ్చన్న విగ్రహనికి పూలమాలలువేసి నివాళులు అర్పిం చారు. అనంతరముఅతిథిలు మాట్లడుతూ నిత్యం ప్రజాశ్రేయస్సుకొసము పోరాడే గోప్ప వ్యక్తిగౌతులచ్చన్న అని,దేశస్వాతంత్ర్య కోసము పోరాడిబిసి సంక్షేమానికిపెద్దపీట వేసిననాయకుడు గౌతులచ్చన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అద్యక్షులు జి.యస్ .నాయుడు,గోర్లి చిన్నంనాయుడు, మురళి తదితరులు పాల్గొన్నారు.



# మాటల్లో.. చేతల్లో మేటి

# అటల్ బిహారీ వాజ్‌పేయి

## ● మాటల మొనగాడు... చేతల చెలికాడు ● పాత్రికేయుడి నుంచి ప్రధాని వరకు

"నిప్పులోంచి అప్పుడప్పుడు పొగ పుడుతుంది.. నీళ్లలోంచి విద్యుత్తు సెగ పుడుతుంది.. ఈ దానవ లోకంలో ఎన్నటికైనా మానవులని పిలువదగిన తెగ పుడుతుంది" అంటారు దాశరథి. వంగి వంగి సలాములు చేయడం, వందిమాగధుల కంటే హీనంగా స్తోత్ర పాఠాలు చదవడమే రాజకీయ ఎదుగుదలకు కొలమానంగా మారిన కాలంలో నిటారుగా నిలుచుని సూటిగా సత్యం నినదించి ఎదిగిన నేత వాజ్‌పేయి. 'బాబ్రీ మసీదు విధ్వంసం జరిగిన రోజు నా జీవితంలోనే అత్యంత దుర్దినం' అని సొంత పార్టీపైనే పదును విమర్శలు సంధించాలంటే కావలసింది రాజకీయ పరిపూర్ణత... ప్రజాసేవా నిబద్ధత. వాజ్‌పేయిలో అవి పుష్కలం.

అది 1957... లోక్‌సభ వెనుక బెంచీలో కూర్చుని ఓ యువ ఎంపీ సభా కార్యకలాపాలను జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. మధ్య మధ్యలో నోట్సు రాసుకుంటున్నారు. అవకాశం చిక్కినప్పుడు లేచి హిందీలో చక్కటి ప్రసంగాలు చేస్తున్నారు. ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సభలో ఆ యువకుడి ప్రతిభా సామర్థ్యాలను దగ్గరనుంచి గమనించారు. "ఈ కుర్రాడికి రాజకీయాల్లో మంచి భవిష్యత్తు ఉంది. ప్రధాని కాగల సత్తా ఉన్న వ్యక్తిగా కనిపిస్తున్నాడు" అని ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు. ఐదు దశాబ్దాల క్రితమే నెహ్రూ కితాబులందుకున్న ఆ యువకుడే అటల్ బిహారీ వాజ్‌పేయి. నెహ్రూ భవిష్యవాణి ఫలించింది. క్రమశిక్షణ, విలువలే పెట్టుబడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ ఆయన ప్రధాని పీఠాన్ని అధిరోహించారు. 1996, 1998, 1999లలో మూడు పర్యాయాలు ప్రధానమంత్రి పదవిని చేపట్టారు. ఇందిరాగాంధీ తరవాత ప్రధాని పదవిలో ఉండి ఎన్నికల్లో పార్టీని గెలిపించిన ఏకైక నాయకుడిగా వాజ్‌పేయి ఖ్యాతినార్జించారు. ఐదు దశాబ్దాలకు పైబడిన రాజకీయ జీవితంలో ప్రతిపక్ష నాయకుడిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా అత్యున్నత పదవుల్ని అలంకరించినా మచ్చుకైనా అవినీతి మకిలి సోకని అరుదైన నేతగా ఆయన పేరు తెచ్చుకున్నారు. ఈ లక్షణాలే వాజ్‌పేయిని భారత రాజకీయాల్లో విశిష్ట నాయకుడిగా నిలిపాయి.

### తండ్రీ కొడుకులు ఒకేసారి విద్యాభ్యాసం

మధ్యప్రదేశ్ గ్వాలియర్‌లోని ఓ మధ్యతరగతి కుటుంబంలో వాజ్‌పేయి 1924 డిసెంబరు 25న జన్మించారు. తండ్రి కృష్ణ బిహారీ వాజ్‌పేయి స్కూలు టీచరు. తల్లి కృష్ణాదేవి. ఈ దంపతులకు మొత్తం ఏడుగురు సంతానం. వాజ్‌పేయి పాఠశాల విద్యాభ్యాసమంతా బింద్, గ్వాలియర్‌లలోనే జరిగింది. గ్వాలియర్ క్వీన్ విక్టోరియా కళాశాల, కాన్పూర్ డి.ఎ.వి. కాలేజీల్లో డిగ్రీ పూర్తి చేశారు. కాన్పూర్ విశ్వవిద్యాలయంలో రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ. చదివారు. అదే సమయంలో వాజ్‌పేయి తండ్రి కృష్ణ బిహారీ న్యాయశాస్త్ర కోర్సు తీసుకున్నారు. తండ్రీ కొడుకులు కాన్పూర్ హాస్టల్‌లో ఉంటూ ఒకేసారి విద్యాభ్యాసం చేయడం విశేషం. దేశ విభజన అల్లర్లకు కలత చెందిన వాజ్‌పేయి లా కోర్సు డిగ్రీ పూర్తి చేయకుండా మధ్యలోనే చదువు మానేశారు. మొదటినుంచీ సామాజిక సమస్యలపట్ల ఆయనది సున్నిత మనస్తత్వమే.

చిన్నవయసులోనే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పట్ల ఆకర్షితులయ్యారాయన. కవిగా, వక్తగా, రచయితగా పేరు పొందారు. ఆర్.ఎస్.ఎస్. వైపు వెళ్లకపోతే తాను కమ్యూనిస్టునయ్యేవాడినని వాజ్‌పేయి తరచూ చెప్పేవారు. విద్యార్థి దశనుంచే ఆయన మంచి ఉపన్యాసకుడిగా పేరు సంపాదించారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో చదువుకునేటప్పుడే గ్వాలియర్‌లో వక్తృత్వ పోటీలకు వాజ్‌పేయి హాజరయ్యారు. పోటీలో పాల్గొనేందుకు ముందుగా పేరు ఇచ్చారు. కానీ సమావేశ మందిరానికి వెళ్లేసరికి పోటీ సమయం దాటిపోయింది. దాంతో పోటీ ముగిసినట్లు ప్రకటించిన నిర్వాహకులు వాజ్‌పేయికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. కానీ న్యాయనిర్ణేతల్లో ఒకరైన హరివంశరాయ్ బచ్చన్ జోక్యం చేసుకొని ఆ యువకుడికి అవకాశం ఇద్దామన్నారు. అందివచ్చిన అవకాశాన్ని వాజ్‌పేయి బ్రహ్మాండంగా ఉపయోగించుకున్నారు. ఆయన వాగ్ధాటి సభికులను మంత్రముగ్ధం చేసింది. బహుమతి వాజ్‌పేయినే వరించింది. ఆయన క్రమశిక్షణ, చిత్తశుద్ధి జనసంఘ్ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీని అమితంగా ఆకట్టుకున్నాయి. వాజ్‌పేయిని తన కార్యదర్శిగా నియమించుకున్నారు. పార్టీలో వాజ్‌పేయి క్రమంగా ఒక్కొక్క మెట్టే ఎదగసాగారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ మరణానంతరం వాజ్‌పేయి జనసంఘ్‌లో కీలకనేతగా మారారు.

లోక్‌సభ ఎన్నికల్లో మొదటిసారి పోటీచేసినప్పుడు వాజ్‌పేయి ఓడిపోయారు. అందుకు ఆయన ఏమాత్రం కుంగిపోలేదు. ఓట్లు లెక్కించే నాటి సాయంత్రం మిత్రులతో కలిసి సరదాగా సినిమాకు వెళ్ళారు. వాజ్‌పేయి 1957లో ఉత్తరప్రదేశ్‌లోని బలరాంపూర్ నియోజకవర్గం నుంచి తొలిసారి పార్లమెంటుకు ఎన్నికయ్యారు. జనసంఘ్ అధ్యక్షుడిగా, పార్లమెంటరీ పార్టీ నాయకునిగా, జనతాపార్టీ వ్యవస్థాపకుడిగా, భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడిగా, భాజపా పార్లమెంటరీ పార్టీ నేతగా రాజకీయాల్లో వాజ్‌పేయి పోషించని పాత్రలేదు.

### పార్లమెంటేరియన్‌గా...

హుందాతనానికి వాజ్‌పేయి పెట్టింది పేరు. పార్లమెంటు సభ్యుడిగా ఆయన వ్యవహారశైలి ప్రత్యర్థులను సైతం కట్టిపడేసేది. వాజ్‌పేయి తిరుగులేని వక్త. మాటలకు మత్తుజల్లి ఆయన చేసే ప్రసంగాలు శ్రోతల్ని ఉర్రూతలూగించేవి. మధ్యమధ్యలో హాస్యం మేళవిస్తూ, వ్యంగ్యోక్తులు విసురుతూ ఆయన చేసే ఉపన్యాసాలు జనరంజకంగా ఉండేవి. 1962లో చైనా, 1965లో పాకిస్థాన్‌తో యుద్ధాలు తలెత్తినప్పుడు సర్కారుకు సంపూర్ణ అండదండలందించారాయన. 1965లో నాటి ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి కాశ్మీర్ విషయంలో భారత్ వాదనను వినిపించేందుకు వాజ్‌పేయిని ఆఫ్రికా దేశాలకు దూతగా పంపించారు. పాకిస్థాన్‌ను యుద్ధంలో ఓడించి, 1971లో బంగ్లాదేశ్ అవతరణకు చేయూతగా నిలిచినప్పుడు... భారత విజయసారథి ఇందిరాగాంధీని ఆయన అపర దుర్గగా కీర్తించారు. 1974 పోఖ్రాన్ అణుపరీక్షల్నివాజ్‌పేయి గట్టిగా సమర్థించారు. ఆ రకంగా ప్రధానిని ఓ విపక్షనేత ప్రశంసించడమన్నది దేశ రాజకీయాల్లో అరుదైన ఘట్టం. 1957నుంచి మొత్తం పదిసార్లు పార్లమెంటు సభ్యుడిగా పలురాష్ట్రాల నుంచి వాజ్‌పేయి విజయం సాధించారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. 1957లో అప్పటి లోక్‌సభ స్పీకర్ అనంత శయనం అయ్యంగార్ మాట్లాడుతూ హిందీలో వాజ్‌పేయి, ఆంగ్లంలో ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ బ్రహ్మాండమైన వక్తలని కితాబిచ్చారు. అవినీతి, కుంభకోణాలకు సంబంధించిన అంశాలను ఆయన తీక్షణంగా ఎండగట్టేవారు. ప్రజా సమస్యలపై ఆలోచనలు రేకెత్తించేలా పదునైన ప్రసంగాలు చేసేవారు.

ఇందిరాగాంధీ 1975లో దేశంలో అత్యయిక పరిస్థితిని విధించారు. ఎమర్జెన్సీ విధింపునకు వ్యతిరేకంగా వాజ్‌పేయి ఏ దశలోనూ మడమతిప్పకుండా పోరాడారు. అనంతరం జనతాపార్టీ ఆవిర్భావంలోనూ ఆయనది కీలక భూమిక. ఎమర్జెన్సీలో ఆయనను అరెస్టు చేశారు. సర్కారీ నియంతృత్వానికి వ్యతిరేకంగా జయప్రకాష్ నారాయణ్ చేపట్టిన రెండో స్వాతంత్ర్య పోరాటంలో వాజపేయి కీలక పాత్ర పోషించారు. ఐక్యరాజ్య సమితిలో హిందీలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారాయన. జనతాపార్టీ పతనానంతరం 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడగా వాజ్‌పేయి దానికి తొలి అధ్యక్షుడయ్యారు.

1996లో పదమూడు రోజుల ప్రభుత్వానంతరం 1998, 1999లలో వాజ్‌పేయి మళ్లీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 2004 వరకూ 23 పార్టీలతో కూడిన జాతీయ ప్రజాస్వామ్య కూటమి సంకీర్ణ సర్కారును ఆయన అత్యంత చాకచక్యంగా నిర్వహించారు. ప్రధానిగా వాజ్‌పేయి సాధించిన విజయాలు ఆయన పాలన, వ్యవహార దక్షతలకు ప్రతీకగా నిలుస్తాయి. పాక్‌తో శాంతికోసం లాహోర్‌కు బస్సుయాత్ర చేయడం వాజ్‌పేయి విజయాల్లో చెప్పుకోదగినది. కార్గిల్ యుద్ధంలో పాక్‌ను మట్టికరిపించిన భారత సేనలకు ఆయన అందించిన స్ఫూర్తి విస్మరించలేనిది. భారత అణుపరీక్షలను వ్యతిరేకించిన అగ్రరాజ్యాలు భారత్‌పై ఆంక్షలు విధించినప్పుడు... తట్టుకొని నిలబడేలా దేశాన్ని సమాయత్తం చేసిన ఘనత వాజ్‌పేయిది.

క్విట్ ఇండియా ఉద్యమకాలంలో ఇరువురు ఉద్యమకారులకు వ్యతిరేకంగా వాజ్‌పేయి అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ అంశాన్ని ఫ్రంట్‌లైన్ పత్రిక బహిర్గతం చేసింది. దాన్ని తొలుత ఖండించినా- తరవాత అన్యాపదేశంగానైనా వాజ్‌పేయి అంగీకరించారు. ఆ సమయంలో వాజ్‌పేయి ఇంటర్ చదువుతున్నారు. వయసులో మరీ చిన్నవాడైనందున వాజ్‌పేయి చేసిన తప్పును భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని భాజపా పేర్కొంది. రాష్ట్ర ధర్మ, పాంచజన్య పత్రికలకు ఆయన సంపాదకునిగా పనిచేశారు. సంకీర్ణ రాజకీయాలను సమగ్రంగా గ్రంథస్థం చేశారు. వాజ్‌పేయి ప్రసంగాలు, కవితలు పుస్తకాలుగా వెలువడ్డాయి. భాజపా లాంటి పార్టీలో వాజ్‌పేయి వంటి మంచి నేత ఉండాల్సిన వ్యక్తి కాదని పలువురు విశ్లేషకులు పేర్కొంటుంటారు. హిందూత్వ పార్టీలో ఆయన ఓ ఉదారవాది.



















# అభినవ భారతంలో కృష్ణార్జునులు



న్యూఢిల్లీ : ఆనాటి భారతంలో రథ సారథిగా అర్జునుడికి తత్వబోధన చేయడమే కాకుండా, కురుక్షేత్ర సంగ్రామంలో పాండవులకు మార్గదర్శకుడిగా ముందుండి నడిపించాడు శ్రీకృష్ణ భగవానుడు. ఫలితం పాండవుల విజయం. ఆధునిక భారత రాజకీయ కురుక్షేత్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వ ఏర్పాటుకు అవిరళ పోరు సల్పి కమలదళ వికాసానికి, పాటు పడిన అభినవ కృష్ణార్జునులు అటల్ బిహారీ వాజ్‌పేయి.. లాల్‌కృష్ణ అడ్వాణీ. ఒకరు వ్యూహం రచిస్తే, మరొకరు అమలు చేసేవారు. ఒకరు ప్రత్యర్థుల ఎత్తులకు పైఎత్తులు వేస్తే, మరొకరు తమ వాగ్ధాటితో ప్రజానీకాన్ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసేవారు. భారత రాజకీయాల్లో వాజ్‌పేయి-అడ్వాణీలది బలమైన మైత్రీ బంధం. ఎందుకంటే భారత రాజకీయ చరిత్రలోనే కాదు, తమ జీవితంలోనూ ఎన్నో ఎత్తుపల్లాలను వీరు చూశారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి, మాజీ ఉప ప్రధాని అడ్వాణీలు దాదాపు ఒకేసారి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. 1950ల్లోనే వీరి స్నేహానికి పునాదులు పడ్డాయి. భారతీయ జనసంఘ్(బీజేఎస్) నిర్మాణంలో వీరి కృషి ఎనలేనిది. (తదనంతర కాలంలో బీజేఎస్ భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందింది.) ఎమర్జెన్సీ తర్వాత 1977లో వచ్చిన ఎన్నికల్లో జనతా పార్టీ టికెట్‌పై వీరిద్దరూ పోటీ చేశారు. అయితే ఆ ప్రభుత్వం ఎక్కువ కాలం నిలబడలేదన్నది అందరికీ తెలిసిందే. 1998లో అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలోని భాజపా కేంద్రంలో కొలువుదీరింది. ఆ సమయంలో అత్యంత కీలకమైన హోంమంత్రిత్వశాఖ బాధ్యతలను అడ్వాణీకి అప్పగించారు ప్రధాని వాజ్‌పేయి. తదనంతర కాలంలో ఉప ప్రధానిగానూ అడ్వాణీ కీలక బాధ్యతలు నిర్వర్తించారు. వాజ్‌పేయి-అడ్వాణీలు ఒకరిపై ఒకరు వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న సమయంలో ఏదైనా సమస్యతో ఆయన వద్దకు వెళ్తే, అది ప్రభుత్వ పరంగా కానీ, పార్టీ పరంగానైనా ఆయన తొలుత ఇచ్చే జవాబు ఒక్కటే మీరు అడ్వాణీని కలిసి మాట్లాడారా? ఒకవేళ మాట్లాడకపోతే ఒకసారి ఆయనతో మాట్లాడండి అని వారికి సమాధానం ఇచ్చేవారు. ఇలాంటి మైత్రిని ఎక్కడ పొందగలం. ఎక్కడ ఉంటుంది అని వాజ్‌పేయితో తనకున్న స్నేహం గురించి వెల్లడించారు.

# అటల్‌జీ.. అజాతశత్రువు



న్యూఢిల్లీః భరతమాత దశాబ్దాలుగా ధరించిన జాతి రత్నం, విలువైన వజ్రాన్ని కోల్పోయిందని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అస్తమయం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. భారత రాజకీయాల్లో ఆయన ధ్రువతార అని, నిజమైన అజాతశత్రువు అని, అనితరసాధ్యుడని కొనియాడారు. దేశానికి అత్యంత స్నేహపూర్వక, ప్రేమపూర్వక ప్రధాని అటల్ జీ అని ప్రశంసించారు. ఈ మేరకు పలు ట్వీట్లు చేశారు. ఈ సందర్భంగా వాజ్‌పేయితో తనకున్న అనుబంధాన్ని వెంకయ్య గుర్తు చేసుకున్నారు.

ఆయన జీవితం తెరచిన పుస్తకం. యువ రాజకీయ నేతలకు స్ఫూర్తిదాయకం. 70 ఏళ్ల ఆయన ప్రజా జీవితం, పార్లమెంటరీ జీవితం దేశ చరిత్రలో పదిలంగా నిక్షిప్తమవుతుంది. గొప్ప ఆలోచనాపరుడు, అద్భుత దూరదృష్టి ఉన్న నేత, కవి, రచయిత, తత్త్వవేత్త వాజ్‌పేయి. దేశ రాజకీయాల్లో గొప్ప వక్త అని వెంకయ్య పేర్కొన్నారు.

రాజకీయాల్లో శత్రువులు లేని ఏకైక నేత (అజాతశత్రువు) వాజ్‌పేయి అని వెంకయ్య కొనియాడారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలకూ చేరువైన ప్రధాని అటల్ జీ అని పేర్కొన్నారు. రాజకీయాల్లో విలువలు నింపిన వ్యక్తి వాజ్‌పేయి అని, ఆయన విలువలతో కూడిన రాజకీయాలు చేశారని అన్నారు.

వ్యక్తిత్వ, వకృత్వ (వక్త), కృతృత్వ (కర్మయోగి), మితృత్వ (స్నేహపూరిత) లక్షణాల కలబోత అయిన ఆ నేతృత్వను (గొప్ప నాయక లక్షణాలు) దేశం చిరకాలం గుర్తుంచుకుంటుంది అని వెంకయ్య అన్నారు. వాజ్‌పేయి ప్రసంగాలు వినే తాను రాజకీయాల్లోకి వచ్చానని వెల్లడించారు. తాను కాలేజీ రోజుల్లోనే వాజ్‌పేయికి అభిమానిగా మారానని తెలిపారు.

డొంకతిరుగుడు సమాధానాలొద్దు

# ప్రత్యేక జోన్ ఇస్తారా? ఇవ్వరా?

## టిడిపి నేతల సూటి ప్రశ్న




విశాఖపట్నంః ఉభయ తెలుగు రాష్ట్రాలను అసంబద్ధంగా విడదీయడమే కాకుండా విభజించిన తెలుగు రాష్ట్రమైన ఏపీకి న్యాయం చేస్తామని హామీలు గుప్పించి ఏ విధమైన హామీని ఇప్పటి వరకు అమలు చేయలేదని అందకు నిరసనగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు కీ.శే. ఎన్టీఆర్ విగ్రహం ముందు కూర్చుని విశాఖ శాసనమండలి సభ్యుడు ఎంవివిఎస్ మూర్తి తదితరులు ధర్నా చేశారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, విభజన హామీలను అమలుపర్చక పోవడమే కాకుండా ప్రత్యేక హెూదా ఇవ్వకుండా డొంక తిరుగుడు సమాధానం ఇస్తోందని, విశాఖకు ఇస్తామన్న ప్రత్యేక రైల్వే జోన్‌ను ప్రకటించకపోవడం, అదేమని అడిగితే కుంటిసాకులు చెప్పడం పరిపాటిగా మారిందని నిరసిస్తూ పి.ఆర్. మోహన్, మళ్లా అప్పలరాజు తదితరులు నిరసన వ్యక్తం చేశారు. వీరితోపాటు ఆళ్ల శ్రీనివాస్, ఆడిరి కిషోర్‌కుమాల్, చౌదరి, తెలుగు మహిళ వాసవి, జిల్లా పార్టీ కార్యదర్శి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పాయ్

# మరణం దేశానికి తీరని లోటు

## సంతాపం ప్రకటించిన బిజెపి నేతలు



విశాఖపట్నం : భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పాయ్ (మాజీ ప్రధాని) ఢిల్లీ ఎయిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. గురువారం విశాఖ బీజేపీ కార్యాలయంలో వాజ్‌పాయ్ అకాల మరణానికి చింతిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ హరిబాబు మాట్లాడుతూ వాజ్‌పాయ్ మరణం మమ్మల్ని తీవ్రంగా కలిచివేసింది. దేశానికి తీరని లోటు వారి మరణం. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని కోరుతున్నాము. భారతదేశాన్ని ముందుకు నడిపిన మహనీయుడు వాజ్‌పాయ్ అని తెలిపారు.

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ భారతరత్న మాజీ ప్రధాని వాజ్‌పాయ్ మరణం మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. వారు ప్రధానిగా వున్న కాలంలో హైవే నాలుగులైన్ల విస్తరణ జరిగి రవాణా రంగం అభివృద్ధి అయిందని తెలిపారు.

ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పాయ్ మరణం తీవ్ర ఆవేదనకు గురిచేసింది. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని నమ్మి పల్లె రహదారులను, పట్టణాలతోనూ, నగరంతోనూ అనుసంధానం చేసి రవాణా రంగం అభివృద్ధికి పల్లెల అభివృద్ధి పాటుపడిన మహనీయుడు వాజ్‌పాయ్ అని తెలిపారు.

బీజేపీ ప్రెసిడెంట్ యం.నాగేంద్ర మాట్లాడుతూ జనసంఘ్ ఆవిర్భావం నుండి నాటి వరకు బీజేపీ అభివృద్ధికి, దేశ అభివృద్ధికి పాటుపడిన మహనీయుడుకి నివాళులు అని తెలిపారు.

రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కాశీవిశ్వనాధరాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి 1300 కోట్లు కేటాయించి స్టీల్‌ప్లాంట్ అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు అని తెలిపారు. అబ్దుల్ కలాంతో చర్చించి భారతదేశ రక్షణ కోసం క్షిపణుల తయారీకి ప్రోత్సాహం అందించిన మహనీయుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుహాసిని ఆనంద్, నరేంద్ర ప్రకాశ్, ప్రకాష్‌రెడ్డి, పి.వి.నారాయణరావు, జి.సి.నాయుడు, బుద్ధా లక్ష్మీనారాయణ, రవీంద్రరెడ్డి, అప్పలకొండయాదవ్, కేశవరాంతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



***అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ నాలుగేళ్లలో నియోజక వర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికను గురువారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇటువంటి కార్యక్రమాన్ని రూపొందించిన టిడిపి నాయకులు మళ్ల సురేంద్రను ఆయన సోదరుడు మళ్ల రాంబుజ్జిని ఎమ్మెల్యే పీలా అభినందించారు. ఈ కార్యక్రమంలో కొణతాల శ్రీను, శిదిరెడ్డి శ్రీనువాసరావు, సిరసపల్లి సన్యాశినాయుడు, వేగి గోపీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.***

### ఈరోజు భారత్ చాలా నష్టపోయింది

న్యూఢిల్లీ: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి గురువారం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. అయితే ఆయన మృతిపై టీం ఇండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ స్పందిచారు. వాజ్‌పేయి మృతితో భారతదేశం ఎంతో నష్టపోయిం దని ఆయన అన్నారు. ఈరోజు భారత్ చాలా నష్టపోయింది. దేశానికి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయిజీ ఎన్నో అసంఖ్యాకమైన సేవలు అందించారు.

# కోహ్లీ సేన ఏం చేస్తోంది?



లండన్: నాలుగు రోజులు విరామం వచ్చినా కోహ్లీ సేన ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనకుండా ఏం చేస్తుందంటూ టీమిండియాపై పలువురు విమర్శలు చేస్తున్నారు. ఇరు జట్ల మధ్య గత శుక్రవారం ప్రారంభమైన రెండో టెస్టు ఒక రోజు ముందుగానే అంటే ఆదివారమే ముగిసింది. వర్షం కారణంగా గురువారం ఆట రద్దైన సంగతి తెలిసిందే. లార్డ్స్ వేదికగా జరిగిన ఈ టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 159 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ టెస్టు అనంతరం భారత ఆటగాళ్లు తదుపరి టెస్టు కోసం మంగళవారం నాటింగ్‌హామ్ వెళ్లాలి. కానీ, వారు బుధవారం లార్డ్స్‌ను వీడారు. ప్రాక్టీస్ లేమి కారణంగానే భారత ఆటగాళ్లు రాణించలేకపోతున్నారని ఇప్పటికే పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇరు జట్ల మధ్య శనివారం మూడో టెస్టు ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో ఇన్ని రోజులు ఖాళీ దొరికితే ఆటగాళ్లు ప్రాక్టీస్ చేయకుండా ఏం చేస్తున్నారంటూ అభిమానులు సామాజిక మాధ్యమాల ద్వారా టీమిండియాను ప్రశ్నిస్తున్నారు.

ఐతే, దీనిపై తాజాగా జట్టు మేనేజ్‌మెంట్ సభ్యులు వివరణ ఇచ్చారు. కోచ్‌లు ఆటగాళ్లతో మాట్లాడుతున్నారు. ఆటగాళ్లు ఎక్కడెక్కడ తప్పులు చేస్తున్నారో కోచ్‌లు వారికి చెబుతున్నారు. ఆ తర్వాత నెట్స్‌లో వీటిపై వారు దృష్టిపెడతారు. ఎక్స్‌ట్రా ప్రాక్టీస్ చేసినంత మాత్రానా తేడా ఉంటుందని అనుకోవట్లేదు. తప్పులు తెలుసుకుని వాటిపై దృష్టి సారిస్తే మెరుగైన ఫలితాలు రావొచ్చు అని వారు తెలిపారు. భారత్-ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్టు శనివారం ప్రారంభంకానుంది.

### లండన్ కోర్టులో మాల్యాకు ఎదురుదెబ్బ

లండన్: పలు బ్యాంకులకు రుణాలు చెల్లించకుండా భారత్ విడిచి యూకేకు వెళ్లిపోయిన వ్యాపార వేత్త విజయ్ మాల్యాకు లండన్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. భారత బ్యాంకుల కన్సార్టియంకు లీగల్ ఫీజుగా రూ. 1.5కోట్లు చెల్లించాలని అక్కడి కోర్టు ఆదేశించింది. మాల్యా భారత్‌లోని వివిధ బ్యాంకులకు దాదాపు రూ.10వేల కోట్లు చెల్లించాల్సి ఉన్న సంగతి తెలిసిందే. లీగల్ ఫీజుల నిమిత్తం బ్యాంకుల కన్సార్టియంకు మాల్యా ఇప్పటికి రూ.1.8కోట్లు చెల్లించారు. ఇప్పుడు మరో రూ.1.5కోట్లు చెల్లించాలని కోర్టు తెలిపింది. దీంతో ఆయన లీగల్ ఫీజుల కింద బ్యాంకులకు రూ.3.3కోట్లు చెల్లిస్తున్నారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

కొనసాగుతున్న

# వాయుగుండం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ఒడిశా పరిసర ప్రాంతాల్లో బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతుంది. దక్షిణ చత్తీస్‌గఢ్‌ను ఆనుకుని ఉన్న విదర్భ, బ్రహ్మపురికి తూర్పు ఆగ్నేయ దిశగా 120 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ప్రయాణించి రాగల 24 గంటలలో బలహీనపడి తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. ఉత్తర బంగాళాఖాతం... దాని పరిసర ప్రాంతాల్లో సుమారు 19వ తేదీ అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆ ప్రభావంతో తెలంగాణలోని ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్నసిరిసిల్ల, కొమరంభీం, జగిత్యాల, మెదక్ జిల్లాలలో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇవాళ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తోంది. రేపు, ఎల్లుండి కూడా కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కోస్తా ఆంధ్రాలో ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తోన్నాయి. రేపు, ఎల్లుండి కూడా కొన్ని చోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాయలసీమలో కూడా కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. రేపు, ఎల్లుండి అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ విభాగం అధికారులు పేర్కొన్నారు. తాజా ఖరీఫ్ సీజన్‌లో వివిధ రకాల పంటలకు ఈ వర్షాలు జీవం పోస్తుండటంతో రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com